దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666


సంపుటి : 24 | సంచిక : 39 | ది. 8-4-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# అప్పుల ప్రధాని మోదీ..

**● 11 ఏండ్ల వ్యవధిలో ఏకంగా రూ. 130 లక్షల కోట్ల రుణాలు ● ఆయన హయాంలోనే ఎక్కువగా రుణగ్రస్థమైన భారత్ ● మొత్తంగా రూ. 185 లక్షల కోట్లకు చేరిన కేంద్ర ప్రభుత్వ అప్పు ● జీడీపీలో రుణం వాటా 57%.. ఒక్కో నెత్తిపై 1.27 లక్షల అప్పుగణాంకాలతో ● సహా కుండబద్దలు కొట్టిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'**




**హైదరాబాద్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** మీ నెత్తిపై రూ. 1.27 లక్షల అప్పు ఉంది. ఆశ్చర్యపోతున్నారా..? ఎవరికీ బకాయి పడకుండానే అంత పెద్దమొత్తంలో అప్పు ఉండడమేంటని అనుకొంటున్నారా..? అవును.. కేంద్రప్రభుత్వం ఇప్పటివరకూ రూ. 185.27 లక్షల కోట్ల అప్పులు చేసింది. దేశ జనాభా 145 కోట్లుగా తీసుకొంటే.. సెకనుకు ముందు పుట్టిన పసిగుడ్డు నుంచి పండు ముసలి వరకూ ప్రతీఒక్కరిపై రూ. 1.27 లక్షల అప్పు ఉన్నది. మరో విషయమేంటంటే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రధానమంత్రి కూడా చేయనంత అప్పు పీఎం మోదీ చేశారు. 11 ఏండ్ల వ్యవధిలోనే రూ. 130 లక్షల కోట్ల రుణాలు తీసుకొన్నారు. సాంకేతిక రంగంలో సంచలనం సృష్టిస్తున్న ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్‌గణాంకాలతో సహా వెల్లడించిన వాస్తవాలు ఇవి.

**ప్రశ్న: మోదీ ప్రభుత్వం ఇప్పటివరకూ ఎంత అప్పు చేసింది?**

**గ్రోక్:** 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2025 వరకూ అంటే గడిచిన 11 ఏండ్లలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రూ. 130.27 లక్షల కోట్ల అప్పు చేసింది. 2014లో మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టకముందు దేశం అప్పు రూ. 55 లక్షల కోట్లుగా ఉన్నది. బీజేపీ పాలనలో అప్పులు రెట్టింపు కంటే ఎక్కువగా నమోదయ్యాయి. అలా మొత్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంనాటికి దేశం మొత్తం అప్పు రూ. 185.27 లక్షల కోట్లకు చేరింది.

**ప్రశ్న: దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ ప్రధాని హయాంలో ఎక్కువగా అప్పులు తీసుకోవడం జరిగింది?**

**గ్రోక్:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పలువురు ప్రధానులు అప్పులు చేశారు. అయితే మోదీ హయాంలో అంటే 2014-2025 మధ్యలోనే ఎక్కువగా అప్పులు చేయడం జరిగింది. 2014లో దేశం అప్పులు రూ. 55 లక్షల కోట్లుగా ఉంటే 2024-25 నాటికి రూ. 185.27 లక్షల కోట్లకు చేరాయి. అంటే రూ. 130.27 లక్షల కోట్ల అప్పు కేవలం మోదీ హయాంలోనే జరిగింది. సంఖ్యాపరంగా చూస్తే మిగతా ప్రధానులతో పోలిస్తే మోదీ హయాంలోనే అప్పులు పెరిగాయి.

**ప్రశ్న: జీడీపీలో దేశ అప్పు ఎంత శాతంగా ఉన్నది?**

**గ్రోక్:** 2025 ఏప్రిల్ నాటికి దేశ జీడీపీ 4.3 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేస్తే.. దేశ అప్పులు రూ. 185.27 లక్షల కోట్లుగా ఉన్నాయి. అంటే జీడీపీలో అప్పుల వాటా 57 శాతంగా చెప్పొచ్చు.

**ప్రశ్న: కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పును బట్టి దేశంలో ఒక్కో పౌరుడి నెత్తిపై ఎంత అప్పు ఉన్నట్టు?**

గ్రోక్: దేశ జనాభా 145 కోట్లుగా తీసుకొంటే, దేశ అప్పు రూ. 1185.27 లక్షల కోట్లు కాబట్టి.. ఒక్కో పౌరుడి నెత్తిపై రూ. 1,27,772 అప్పు ఉన్నట్టు భావించవచ్చు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వాల రుణాన్ని కూడా ఇందులో కలిపితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణం రూ. 270 లక్షల కోట్లకు చేరుతుంది. అప్పుడు ఒక్కో పౌరుడి నెత్తిపై అప్పు రూ. 1,86,207గా ఉంటుంది.

**ప్రశ్న: మోదీ ప్రభుత్వ హయాంలో విదేశీ అప్పులు ఎన్ని ఉన్నాయి?**

**గ్రోక్:** మోదీ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2024 వరకూ విదేశీ అప్పులు కూడా గణనీయంగా పెరిగాయి. 2014లో ప్రధానిగా మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు విదేశీ అప్పు రూ. 30 లక్షల కోట్లుగా ఉంటే, 2024 జూన్ నాటికి ఇది రూ. 57 లక్షల కోట్లకు చేరింది. అంటే పదేండ్ల వ్యవధిలో విదేశీ అప్పు రూ. 27 లక్షల కోట్లు పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 67 ఏండ్లలో గత ప్రధానులు విదేశాల నుంచి రూ. 30 లక్షల కోట్ల రుణాలను సేకరిస్తే, కేవలం పదేండ్లలోనే మోదీ సర్కారు విదేశాల నుంచి రూ. 27 లక్షల కోట్లను అప్పుగా తీసుకొంది.

**ప్రశ్న: విదేశీ అప్పులు పెరుగుతుండటంతో భారత్‌పై ఏమైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నదా?**

**గ్రోక్:** విదేశీ అప్పులు పెరుగుతుండటం ఆందోళనకరమే. రుపాయి పతనం, ట్రంప్ తాజా సుంకాలతో ఎగుమతుల్లో తగ్గుదల, ప్రపంచ దేశాల ఆర్థిక అనిశ్చితులు విదేశీ అప్పుల చెల్లింపుల్లో సవాళ్లను సృష్టించవచ్చు. అయితే, దీని ప్రభావం వెంటనే లేకపోయినప్పటికీ దీర్ఘకాలంలో మాత్రం నష్టాన్నే కలిగిస్తుంది.

**మోదీ హయాంలో అప్పులు ఇలా..** 11 ఏండ్ల అప్పు రూ. 130.27 లక్షల కోట్లు, ఏడాదికి అప్పు రూ. 11.84 లక్షల కోట్లు, నెలకు అప్పురూ. 98,689 కోట్లు ,రోజుకు అప్పురూ. 3,289 కోట్లు , గంటకు అప్పు రూ. 137 కోట్లు గా నమోదయింది.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం

- ఆహారపు అలవాట్లతో వ్యాధులు తగ్గించుకోవచ్చు
- ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే ఆరోగ్యం పదిలం
- క్యాన్సర్ రోగుల్లో మహిళలే అధికం
- రైతులు పురుగుమందుల వినియోగం తగ్గించాలి...ప్రకృతి సాగు పెరగాలి
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి
- అమరావతిలో మెగా మెడిసిటీని నిర్మాణం.. హెల్త్ టూరిజానికి ప్రోత్సాహం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఏ జిల్లాలో ఏ రకమైన ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నదానిపై సీఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్



**అమరావతి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్పు ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇందుకోసం ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రోజూ అరగంట వాకింగ్ చేయడం, అలాగే దైవ చింతనతో ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ఇప్పుడు ప్రపంచమంతా అనుసరిస్తోందని తెలిపారు. పొగాకు, డ్రగ్స్, ఆల్కాహాల్‌ను దూరం పెడితే క్యాన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతాయన్నారు. జంక్ ఫుడ్, పాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడిబియ్యం తీసుకోవడంతో పాటు ఆహారంలో పీచు పదార్థం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులను సోమవారం సచివాలయంలో ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందించాలన్నది తమ ఆలోచన అన్న సీఎం... హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామన్నారు.

**ఉప్పు, నూనె, చక్కెర తగ్గించాలి..** నలుగురు ఉన్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ తక్కువ ఆహారం ఎక్కువ సార్లు తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. డెంగ్యూ ప్రూఫ్ హౌసింగ్ మోడల్ కింద సింగపూర్‌లో అక్కడి ప్రభుత్వం ఇళ్లకు ప్రత్యేక పెయింట్ వేసి దోమల బెడద లేకుండా చేస్తోంది. దోమలను నివారిస్తే వ్యాధులను నియంత్రించవచ్చు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ డెవలప్ చేశాం. దీనికి స్కాచ్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 4 లక్షల మంది ఈ యాప్‌ను అనుసరిస్తున్నారు.

**పురుగు మందుల వినియోగం తగ్గాలి..** రైతులు పంటలకు పురుగు మందుల వినియోగం తగ్గించాలి. వీటి వాడకం వల్ల పంజాబ్ రాష్ట్రం క్యాన్సర్ కేపిటల్ అయింది. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం నేడు పురుగు మందుల వినియోగంతో అనారోగ్యంపాలైంది. అందుకే మన రాష్ట్రంలోని రైతుల్లో చైతన్యం తెచ్చి ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లపై చైతన్యం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.

**డిజి లాకర్‌లో హెల్త్ రికార్డులు..** ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ల జారీలో ఏపీ ముందుంజలో ఉంది. రాష్ట్ర జనాభాలో దాదాపు 88 శాతం మంది ప్రజలకు హెల్త్ అకౌంట్లు రూపొందించాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా 'డిజిటల్ నెర్వ్ సెంటర్' ఏర్పాటు చేస్తున్నాం. ఫేజ్ 2 లో చిత్తూరు జిల్లా, ఫేజ్ 3లో రాష్ట్రం మొత్తం ఈ విధానాన్ని అమలు చేస్తాం. 26 నెలల్లో ఈ వర్చువల్ ఆసుపత్రులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హెల్త్ రికార్డులు రూపొందించి డిజిటల్ లాకర్‌లో పెడతాం. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని చిన్నతనం నుంచే ట్రాకింగ్ చేస్తాం. కాలాన్ని బట్టి వ్యాధులు ఎప్పుడు వస్తాయో ప్రజలకు అలెర్ట్ సందేశాలు పంపేలా రూపకల్పన చేస్తాం. మొబైల్ వైద్య వాహనాల ద్వారా ఇంటివద్దే పరీక్షలు చేయిస్తాం. డాక్టర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సేవలందిస్తారు..

**టాటా, గేట్స్ తో కలిసి..** టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో వైద్య రంగంలో ముందుకెళ్తాం. ప్రపంచస్థాయి టెక్నాలజీ, ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకొస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తాం. 175 నియోజకవర్గాలకుగాను 70 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. లేని 105 నియోజకవర్గాల్లో 100 నుంచి 300 పడకల ఆసుపత్రులను పీపీపీ విధానంలో నిర్మిస్తాం. ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడానికి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నియోజకవర్గాల్లో నిర్మిస్తాం. పీపీపీ విధానంలో నిర్మించి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందిస్తాం. ఆసుపత్రుల నిర్మాణానికి స్థలంతో పాటు, కొంత రాయితీ ఇస్తాం. మధ్యప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో దీనిపై అధ్యయనం చేసి ఉత్తమ విధానాన్ని తీసుకొస్తాం. దీంతో ప్రతి నియోజకవర్గంలో హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ఏర్పాటవుతుంది.

# అప్పుల కుప్పలుగా రాష్ట్రాలు




**హైదరాబాద్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెరుగుతున్న ఆదాయ వ్యయాన్ని భర్తీ చేసేందుకు రాష్ట్రాలకు రుణాలే దిక్కవుతున్నాయి. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) ఆధారంగా దేశంలోని 15 అతిపెద్ద రాష్ట్రాలు 2026 ఆర్థిక సంవత్సరంలో అధిక రుణాలు తీసుకునే అవకాశాలున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాజకీయ రాయితీలు, స్థిరంగా పన్ను ఆదాయ వృద్ధి, సాధారణ కార్యకలాపాలకు పెరిగిన వ్యయం ఇందుకు కారణమని చెబుతున్నారు. దాంతో రాష్ట్రాలు అప్పులకే పెద్దపీట వేయబోతున్నట్లు తెలియజేస్తున్నారు. పెరుగుతున్న ఈ అప్పుల కుప్పను నియంత్రించకపోతే వాటి ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి ఇది ఆటంకం కలిగిస్తుందని చెబుతున్నారు.

**రుణ పెరుగుదల ::-** కొవిడ్ అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు ఖర్చుల కోసం రుణాలు తీసుకోవడం పెంచాయి. తదనంతరం ఆర్థిక రికవరీ ద్రవ్యలోటును కొంతవరకు కట్టడి చేస్తున్నప్పటికీ, రాష్ట్రాలు మళ్లీ అప్పులవైపే మొగ్గు చూపుతున్నాయి. 2026 ఆర్థిక సంవత్సరానికి కొన్ని పెద్ద రాష్ట్రాలు మార్కెట్ రుణాలను పెంచాలని యోచిస్తున్నాయి. ఇందులో తమిళనాడు అగ్రస్థానంలో ఉందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. తర్వాత వరుసలో మహారాష్ట్ర, కర్ణాటకలున్నాయి. జీతాలు, పింఛన్లు, సబ్సిడీలు, వడ్డీ చెల్లింపులపై ఖర్చు గణనీయంగా పెరుగుతోంది. దాంతో రుణాలు తప్పని పరిస్థితి నెలకొంది. ఇది అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. ఉన్న అప్పులకుతోడు ఎన్నికల వేళ నగదు బదిలీ, ఉచిత సౌకర్యాలు, సంక్షేమ పథకాలు.. వంటి రాజకీయ రాయితీలు ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతున్నాయి.

**రుణం-జీఎస్‌డీపీ నిష్పత్తులు::** ఆర్థిక వృద్ధికి కీలకమైన కొలమానం రుణం-జీఎస్‌డీపీ నిష్పత్తి. ఇది ఒక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రభావవంతంగా ఉందో సూచిస్తుంది. ఇది 25 శాతం వరకు ఉంటే ఆరోగ్యకరమైన నిష్పత్తిగా లెక్కిస్తారు. కానీ చాలా రాష్ట్రాలు ఈ పరిమితిని మించి ఉన్నాయి. ఈ నిష్పత్తిలో 52.3 శాతంతో బిహార్ అగ్రస్థానంలో ఉండగా, పంజాబ్ 47.3 శాతం, పశ్చిమ బెంగాల్ 38.9 శాతం, ఆంధ్రప్రదేశ్ 35.1 శాతంతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. సాపేక్షంగా 26.07% నిష్పత్తి ఉన్నప్పటికీ తమిళనాడు కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చిన హామీల వల్ల ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటుంది.

**పెరుగుతున్న వడ్డీ వ్యయాలు::** రాష్ట్ర బడ్జెట్లపై పెరుగుతున్న వడ్డీ భారంలో ఈ రుణాల చెల్లింపులు కీలకంగా మారుతున్నాయి. కొన్ని రాష్ట్రాలపై విధిస్తున్న వడ్డీలు వాటి ఆదాయాల్లో కోతలకు దారిస్తున్నాయి. పంజాబ్, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు అతి తక్కువ వడ్డీ కవరేజీని కలిగి ఉన్నాయి. ఇది 4% నుంచి 6% మధ్య ఉంది. దీనికి విరుద్ధంగా ఒడిశా అత్యధికంగా 35.7% వడ్డీ కవరేజీని కలిగి ఉంది. బిహార్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు 10% నుంచి 12% మధ్య వడ్డీ కలిగి ఉన్నాయి.

**కష్టంగా క్యాపెక్స్ లక్ష్యాలు::** ఆదాయ వ్యయాలు పెరుగుతున్నకొద్దీ మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడులు(క్యాపెక్స్) తగ్గుతున్నాయి. ఇటీవలి కాలంలో అనేక రాష్ట్రాలు బడ్జెట్‌లో కేటాయించిన క్యాపెక్స్ లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడుతున్నాయి. ఉదాహరణకు, తమిళనాడు తన 2025 ఆర్థిక సంవత్సరం క్యాపెక్స్ అంచనాను రూ.47,681 కోట్ల నుంచి రూ.46,766 కోట్లకు సవరించింది. మహారాష్ట్ర మినహా చాలా పెద్ద రాష్ట్రాలు క్యాపెక్స్‌లో గణనీయంగా 12% నుంచి 69% వరకు పెంచుతున్నట్లు చూపించాయి. కానీ వాటి అమలు ప్రశ్నార్థకంగా మారుతుంది.

**నిధుల వినియోగం::** మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు 50 ఏళ్ల పాటు వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ వ్యూహానికి అనుగుణంగా క్యాపెక్స్ కేటాయింపులు చేస్తున్నారు. అయినప్పటికీ దీని అమలు సవాలుగా మారింది. రాష్ట్రాలు అవసరమైన సంస్కరణలను అమలు చేయలేకపోవడం, వ్యయ లక్ష్యాలను చేరుకోవడంలో అసమర్థత కారణంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 2025 ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి రుణాలకు కేటాయింపులను రూ.1.5 లక్షల కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు తగ్గించింది. రాష్ట్రాలు ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోలేకపోతే వృద్ధి కుంటుపడుతుంది.

**పరిష్కారం లేదా..?** ఆర్థిక వ్యయాలు పెరిగే కొద్దీ దీర్ఘకాలిక వృద్ధికి కీలకంగా ఉన్న రాష్ట్రాల మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ పెట్టుబడులపై ప్రభావం పడుతుంది. రెవెన్యూ వ్యయాలపై పటిష్ట నియంత్రణ లేకపోతే ఆర్థిక క్రమశిక్షణ మరింత క్షీణించి రాష్ట్రాలు సవాళ్లు ఎదుర్కొనే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పార్టీలకు అతీతంగా దీనిపై మేధావులు, ఆర్థిక రంగ నిపుణులు, ఇతరులతో చర్చించి అప్పులు తగ్గేలా మెరుగైన పద్ధతులను సిద్ధం చేసి అమలు చేయాలని సూచిస్తున్నారు.

# అడవి బిడ్డలకు అండగా కూటమి ప్రభుత్వం

**● ఓట్లు, సీట్లు మాకు ముఖ్యం కాదు ● గిరిజనుల సంక్షేమమే మా ప్రభుత్వ ఆశయం ● రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**







**అరకు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** 'అడవినే నమ్ముకున్న గిరిపుత్రుల గురించి మనసుతో ఆలోచిస్తాం. వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిత్యం తపిస్తాం. మాకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు. గిరి పుత్రుల సంపూర్ణ అభివృద్ధి, జీవనశైలి పెంపుదల ముఖ్యం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల అభివృద్ధికి రూ. 92 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే రూ.1005 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం మాటలు చెప్పి శంకుస్థాపన ఫలకాలు వేసి వెళ్లిపోవడం కాదని, వారం రోజుల్లోనే పనులు మొదలయ్యేలా, సకాలంలో పనులు పూర్తయ్యేలా చూసే బాధ్యతను తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అనుసంధాన రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన "అడవితల్లి బాట" కార్యక్రమాన్ని సోమవారం అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రూ. 1,005 కోట్లతో గిరిజన గ్రామాలను కలుపుతూ నిర్మించబోతున్న 558 రోడ్లకు సంబంధించి మొదటి దశలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగనుంది. ఈ కార్యక్రమా నికి శంకుస్థాపన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "నేను మాటమీద నిలబడే మనిషిని. గిరిజనులు అంటే ఓట్లు.. సీట్లు అని ఎప్పుడూ చూడను. అడవి అంటే నాకు ప్రాణం. పచ్చని చెట్లను చూస్తే మనసు పులకిస్తుంది. అడవిని నమ్ముకుని బతికే గిరిబిడ్డల బతుకులను చూస్తే ఆవేదన కలుగుతుంది. 2018 పోరాట యాత్ర సమయంలో అరకులో వారం రోజుల పాటు పర్యటించాను. ఆ సమయంలో అడవి బిడ్డల కోసం ఏదైనా చేయాలని బలంగా సంకల్పించాను. వీరి వెతలు తీర్చేందుకు అధికారం ఉంటే బాగుంటుందని, గిరిపుత్రుల కోసం అధికారం ఇవ్వమని దేవుళ్లను కోరాను. అనుకున్నట్లే ప్రజలు బలమైన నమ్మకంతో 164 సీట్లు కూటమికి కట్టబెట్టి అధికారంలో నిలబెట్టారు. మీరు పెట్టిన ఈ పెద్ద బాధ్యతను అంతే శ్రద్ధతో నిర్వర్తించాలని అనుక్షణం భావిస్తాను. మూడు నెలల క్రితం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్ల నిర్మాణం విషయంలో అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో వస్తానని మాటిచ్చాను. ఇప్పుడు అదే ప్రణాళికతో రూ. 1000 కోట్లకు పైబడి నిధులు తీసుకువచ్చి డోలీ మోతల రహిత ఏజెన్సీ సాకారానికి మీ ముందుకు వచ్చాను.

**గత ప్రభుత్వం నిధులను అడ్డగోలుగా వాడేసింది..** గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభా లోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలన్న గొప్ప సంకల్పానికి ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు.

**అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి..** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గరకు వెళ్లి నేను అడిగిన పని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభివృద్ధికి రోడ్లు వేయాలని కోరాను. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం కలిగించింది. అడవి తల్లిబాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు బలం ఇచ్చారు. నేను ఓట్ల కోసమో.. రాజకీయం చేయడం కోసమో ఇక్కడికి రాలేదు. ఓట్ల కోసం రాజకీయం కోసం అయితే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేర్లు చెప్పేవాడిని కాదు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. పార్టీల మధ్య వైరుధ్య భావాలు ఉండడం సహజం. అలా సిద్ధాంత బేధాలు ఉన్నంత మాత్రాన శత్రువులు అయిపోరు. ప్రజల అభివృద్ధి కోసం కూర్చుని మాట్లాడుకుంటే చాలా పనులు అవుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలోని 13,326 పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు సంబంధించిన నిధులను పెంచాం. గత ప్రభుత్వంలో ఎన్నికయిన గ్రామాల సర్పంచులు అని చూడకుండా ఆ నిధులను మంచి కోసం వారికి అందించాం. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. అరకు వస్తున్న సమయంలో చుట్టూ కొండలు, లోయలు, టేకు మొక్కలు, జీడి తోటలు,రిసార్టులు, గిరిజన గృహాలు, పచ్చదనం చిగురిస్తున్న అందాలు కనిపించాయి. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. అరకు ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందాలి. దేశం మొత్తం అరకు వైపు చూసేలా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి. కూటమి ప్రభుత్వం అడవితల్లిబాటలో చేపట్టిన పనులు వారంలో ప్రారంభం అవుతాయి. అతి త్వరలో పూర్తవుతాయి. మారుమూల గిరిజన గ్రామాలను సైతం అనుసంధానం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. ప్రస్తుతం అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నాం. మిగిలిన గ్రామాలకు కూడా సమీపకాలంలో పూర్తి చేస్తాం.

**మాకు తన మన బేధం లేదు..** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నిధులను ఖర్చు చేయడంలో బాధ్యతగా ఉంటాం. ఎక్కడ నిధులు ఖర్చు చేయాలి. ఎక్కడ లేదు అన్నది పూర్తిగా పరిశీలన చేశాకే ఖర్చు చేస్తాం. మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయం. ఓట్లు వేసిన వారు తరతమ బేధం కూటమి ప్రభుత్వానికి లేదు. మీరు మా వాళ్లు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. పెదపాడు గ్రామానికి వెళ్లిన తర్వాత అక్కడ ప్రజలు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు.

# బాబు భద్రతపై ఇంత నిర్లక్ష్యమా?.. ఏం జరుగుతోంది?

**విజయవాడ, ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు దేశంలో అతి కొద్ది మంది ప్రముఖులకు మాత్రమే దక్కుతున్న పటిష్ట భద్రతా వలయంలో కొనసాగుతున్నారు. దాదాపుగా దేశ ప్రధానికి అందుతున్న భద్రతా వలయానికి కాస్త అటూ ఇటూగా చంద్రబాబుకు భద్రత కొనసాగుతోంది. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పటిష్ట భద్రతలోనూ లోపాలు కనిపిస్తున్న తీరు నిజంగానే ఆందోళనకు గురి చేసేదే. ఈ భద్రతా వలయంలో ఉన్న నేతలు ఎక్కడికి వెళ్లినా.. ఆయా ప్రాంతాల్లో సదరు నేతలను కలిసే వారిని ముందుగానే గుర్తిస్తారు. ఎంపిక చేస్తారు. వారికి పాసులు అందజేస్తారు. ఆయా కార్యక్రమాల్లో పాలుపంచుకునే వారికి కూడా పాసులు అందజేస్తారు. అయితే ఎన్టీఆర్ జిల్లా నందిగామ పరిధిలోని చందర్లపాడు మండలం ముప్పాళ్లలో జరిగిన చంద్రబాబు 2పర్యటనలో ఏకంగా మూడు లోపాలు చోటుచేసుకున్నాయి. సాధారణంగా చంద్రబాబు ఎంపిక చేసిన ప్రదేశానికి హెలికాప్టర్ ద్వారా చేరుకోగా.. హెలిప్యాడ్ వద్దకు ఎంపిక చేసిన వారిని మాత్రమే అనుమతిస్తారు. అయితే ముప్పాళ్ల బాబు టూర్ లో హెలిప్యాడ్ పలువురు టీడీపీ నేతలతో పాటు ఓ వైసీపీ నేత కూడా కనిపించారు. హెలిప్యాడ్ వద్దకు వచ్చిన ఆ వైసీపీ నేత%ా% టీడీపీ నేతలతో కలిసి వరుసలో నిలుచుని%ా%బాబుకు పుష్పగుచ్ఛం అందించడంతో పాటుగా చంద్రబాబుకు పాదాభివందనం చేశారు. చంద్రబాబుకు స్వాగతం పలికే వారి జాబితాలోనే లేని సదరు నేత హెలిప్యాడ్ దాకా ఎలా రాగలిగారన్నది ఇప్పుడు అంతుబట్టడం లేదు. ఆహ్వానితుల జాబితాలో లేని వ్యక్తి కేంద్ర బలగాల భద్రతను దాటుకుని మరీ చంద్రబాబు దగ్గరికి చేరుకోవడం, ఆపై చంద్రబాబుకు స్వాగతం 2పలకడం, అంతటితో ఆగకుండా చంద్రబాబుకు పాదాభివందనం చేశారంటే%ా% ఇది భద్రతా అధికారుల నిర్లక్ష్యంగానే పరిగణించక తప్పదు.

## రాచర్ల అధ్యక్షుడిగా నరసింహులు యాదవ్..



**గిద్దలూరు, ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాచర్ల మండల కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన నరసింహులు యాదవ్ కు ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంగం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ ప్రెసిడెంట్ మాధవ యాదవ్ మరియు రాచర్ల మండలంలో అన్ని గ్రామాలలో నుండి కమిటీ లో గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





**అమలాపురం,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణంలో శ్రీదేవి -భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. ఉత్సవ కమిటీ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న ఆధ్వర్యంలో ట్రస్టు బోర్డు సభ్యులు మోకా వెంకట సుబ్బారావు, దున్నాల వేణు,గన్నవరపు సూర్య భాస్కరరావు, దున్నాల దుర్గ, గోకరకొండ లక్ష్మణరావు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఓ యర్రా వెంకటేశ్వరరావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. పట్టణ ప్రముఖులు యిందుగులు శ్రీనివాస్ తో పాటు ఆయన సోదరులు కళ్యాణ క్రతువును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,పత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు శ్రీ మెట్ల రమణబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్ముడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను, దెందుకూరి సత్తిబాబు రాజు, తిక్కిరెడ్డి నేతాజీ,నల్లా సుబ్బారావు(చిన్నా) దేశంశెట్టి లక్ష్మీనారాయణ,బోనం సత్తిబాబు,ర్యాలీ వెంకట్రావు,పుప్పాల సత్తిబాబు,పడాల శ్రీదేవి తదితరులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని మెచ్చుకున్న ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు

- గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య)



**విస్సన్నపేట,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** సచివాలయ ఉద్యోగితో ఆన్లైన్ చేయించలేని దుర్భర పరిస్థితులలో తామున్నామని వైసిపి వాళ్ళకి పనిచేస్తున్న సర్వార్ మాకెందుకు పని చేయడం లేదని టిడిపి సీనియర్ నాయకులు ఆర్ బిఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 ఏళ్ల నుండి తెలుగుదేశం పార్టీకి ప్రజలకు సేవలు అందిస్తూ 100 ఎకరాల భూమిని పోగొట్టుకున్నానని ఆయన చెప్పారు. మూడు సంవత్సరాలుగా చంద్రన్న ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంగా మెడలో పసుపు కండవా వేసుకొని కాళ్లకు చెప్పులు లేకుండా భోజనంతోపాటు ఘన ఆహారం ఏమి తినకుండా నిష్టగా నియమ నిష్టలతో సంకల్పం చేసుకొని వ్రతం పట్టానని నేడు మెడలో పసుపు తుండు వలన మా వ్యక్తిగత పరువు పోయే పరిస్థితి వచ్చిందని ఆయన వాపోయారు. మెడలో పసుపు తుండు తీస్తేనే అధికారులతో పనులు అయ్యే పరిస్థితి ఉన్నదని ఆయన అన్నారు. అందుకే తాను పసుపు తుండు తీసివేసానని నియోజకవర్గంలో ఎన్నికలు అయిన తర్వాత గెలిసిన సమయంలో నియోజకవర్గస్థాయి అభినందనల సమావేశం ఓడిపోతే ఎందుకు ఓడిపోయామని విశ్లేషణ సమావేశాలు ఉండేవని ఇప్పటికి అలాంటివేమీ లేవన్నారు. పార్టీ పుట్టినప్పటి నుండి సేవలందించిన నాయకుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని నాడు వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఊరగాయ పచ్చళ్ళు మోసిన వానికి దేవాదాయ శాఖలో పదవి ఇచ్చారని వైయస్ జగన్మోహన రెడ్డి చిన్నవాడైన కార్యకర్తలను కాపాడిన వైనం అధికారులతో పని చేయించిన విధానం చాలా బాగున్నది అన్నారు. ప్రస్తుతం తమలాంటి వాళ్లకి పదవులు ఇవ్వకపోయిన తాను చనిపోయిన రోజైన కనీసం పువ్వుల దండ వేసి సంతాపం తెలుపుతారో తెలపరో అనే పరిస్థితి నెలకొన్నదని ఎవరో ఒకరు అయినా బయటపడకపోతే పార్టీ నష్టపోతుందని బుడ్డయ్య తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## దేవాదాయ శాఖ కమిషనర్ ను కలిసిన ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు....



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో జరుగు పలు విషయాలపై ఆలయ చైర్మన్ జంగాల, శ్రీనివాసరావు సోమవారం దేవాదాయ శాఖ కమిషనర్ తో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఈ కలయిక లో ఉన్న ఆంతర్యం ఏమిటో తెలియాలి?.. ఏ ఏ విషయాలపై కమిషనర్ వారిని చర్చించారు అని చైర్మన్ శ్రీ జంగాల శ్రీనివాసరావు వారిని సంప్రదించగా,ఆలయంలో జరుగుతున్న పలు విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. జరుగుతున్న లోపాలను సవరించి తన పాలనా కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు అవకాశం కల్పించాలని కోరినట్లు కూడా తెలిపారు.

## మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యం :ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

- గ్లోబల్, ది టీం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 2కె నడక
- ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం





**కాకినాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** మంచి ఆహారపుఅలవాట్లు అలవాట్లతో ఆరోగ్య జీవనం గడుపవచ్చునని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 సందర్భంగా సూర్య గ్లోబల్ హాస్పిటల్స్,ది టీమ్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన ,2 కె నడక నాగమల్లి తోట టీమ్ హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈసర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి చిన్న వయసు నుండి విలువలతో కూడిన బలమైన గట్టి పునాది వేయాలని సూచించారు.ప్రతిరోజూ వ్యాయామం,పోషకాలు కలిగిన సంప్రదాయ ఆహారం తీసుకోవాలని అన్నారు.సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్టు చైర్మన్ సూర్య గ్లోబల్ అండ్ టీం హాస్పిటల్స్ ప్రముఖ అవార్డు విన్నర్ ఐకాన్ ఇన్ సర్జికల్ అంకాలజీ,ఆంధ్ర ప్రదేశ్ డాక్టర్ బిహెచ్.పి.ఎస్.వీర్రాజు మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవాలని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారం,వ్యాయామం దినచర్యలో భాగం కావాలని పిలుపునిచ్చారు.ఇంటి పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు ఎక్కువ రోజులు దృఢంగా ఉండగలదని అదే రీతిలో ప్రతి మనిషి చిన్న వయసు నుండి అనగా పుట్టిన నాటి నుండి పౌష్టిక ఆహారం తింటూ సమయానికి రక్షణ టీకాలు వేయించుకుంటూ భవితవ్యాన్ని బలపరుచుకోవాలని ఆ ఉద్దేశంతోనే ది టీమ్ హాస్పిటల్ ని స్థాపించడం జరిగిందన్నారు. అంతేకాకుండా అందులో భాగంగా ప్రతి ఒక్కరికి చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల వరకు ఎటువంటి రుగ్మత అయిన ఛేధించేందుకు,నయం చేయటానికి ఆధునిక టెక్నాలజీ రోబోటిక్ సర్జరీని మొదలుపెట్టడం జరిగిందని,వైద్యం కొరకు దూరప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేదని,మన కాకినాడలోనే అత్యంత విలువలతో కూడిన టెక్నాలజీ,అనగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోటి ఒక గొప్ప నైపుణ్యతతో, వినూత్నమైన రీతిలో రోబోటిక్స్ చికిత్స మొదలు పెట్టినారని అందులో భాగంగా జనరల్ సర్జరీ, గైనకాలజీ,అంకాలజీ అన్ని విభాగాలలో మనిషికి అతి నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా అందరూ బాగుండాలని మీకోసమే మేము అన్నట్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ సూర్య గ్లోబల్ , ది టీమ్ హాస్పిటల్ వైద్య సిబ్బంది తమ గళాన్ని విప్పి భరోసా ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా లైఫ్ స్టైల్ క్లినిక్ ద్వారా ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తున్నారని, పౌష్టికాహార నిపుణులు చక్కగా అందరికి అవగాహన,ఆరోగ్యం గురించి ఆహార పద్ధతుల గురించి తెలియజేస్తారని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి వకృత్వ పోటీలను నిర్వహిస్తున్నారని తద్వారా అనేక మందికి ఆరోగ్యం యెడల అవగాహన కల్పించాలని తన ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో అతి తక్కువ ధరలో, దాదాపు రూ.8000ల ఖరీదు చేసే పరీక్షలు అన్నీ కేవలం రూ.999 లకే ప్రతి ఒక్కరికి అందుబాటులో తెచ్చి, చక్కటి ఆరోగ్యాన్ని ఇచ్చి వారికి సేవలు అందించాలనే ఉద్దేశంతో హెల్త్ ప్యాకేజీలు పెట్టడం జరిగిందిని తెలిపారు. అనేక విభాగాల్లో ఈఎస్ఐ, ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందిస్తున్నటువంటి ఏకైక హాస్పిటల్ గా సూర్య గ్లోబల్,ది టీమ్ హాస్పిటల్ అన్నారు. కార్యక్రమంలో డా.అడ్డాల సత్యనారాయణ,డా. చప్పిడి వెంకటేశ్వరరావు,రాజా, తిరుపతి రావు, వైద్యులు,నర్సింగ్ విద్యార్థులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత

- మంత్రి సుభాష్ చే "కృష్ణాలయం" నిర్మాణానికి శంకుస్థాపన



**కాజులూరు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** మానవుని దైనందిన జీవితం ఆధ్యాత్మిక జీవితంతో ముడిపడి ఉందని, తద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గం కాజులూరులో నూతనంగా నిర్మించనున్న శ్రీ కృష్ణాలయంకు మంత్రి సుభాష్ గారు సోమవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన చేశారు. కాజులూరులో ఇటీవల రోడ్డు విస్తరణ కార్యక్రమంలో ప్రస్తుతమున్న కృష్ణాలయంను తొలగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నూతన ఆలయాన్ని నిర్మించేందుకు స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా, దిగ్విజయంగా పూర్తయింది. అతి త్వరలోనే నూతన ఆలయ నిర్మాణం పూర్తవ్వాలని, ఇందుకు దాతలు, భక్తులు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. దైవ చింతన ద్వారానే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జీవితం పొందేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో రామచంద్రపురం నియోజవర్గం ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సుభాష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోండి..

- ఈనెల 17వ తేదీ వరకు ప్రత్యేక నమోదు శిబిరాలు..
- కేంద్ర రాష్ట్ర ఆరోగ్య సంక్షేమ, ఆర్థిక ప్రయోజనాల లబ్ది పొందండి..
- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**విజయవాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జోమోటో వంటి అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. కేంద్ర రాష్ట్ర కార్మిక శాఖలు, సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జోమోటో వంటి అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకునేందుకు ఈనెల 17వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక నమోదు శిబిరాలపై కార్మిక శాఖ రూపొందించిన అవగాహన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంఘటిత రంగాల కార్మికులక సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలను చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించిందన్నారు. అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లా వ్యాప్తంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేటి నుండి ఈనెల 17వ తేది వరకు నిర్వహించే ప్రత్యేక నమోదు శిబిరాలలో సంబంధిత కార్మికులు తప్పని సారిగా పాల్గొన్ని ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కల్పిస్తున్న ఆరోగ్య, సంక్షేమ, ఆర్థిక (ఎక్స్ గ్రేషియా) ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదులో కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులు, సలహాలు, సూచనలు, ఇతర వివరాలకు జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. అవగాహన పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఉపకార్మిక కమీషనర్ సిహెచ్ ఆషారాణి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, నగర పాలక సంస్థ యుసిడిపివో వెంకటనారాయణ పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల పెండింగ్ బకాయిల కోసం నాగబాబుకి వినతి



**పిఠాపురం,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** డిఎస్సీ 2008, డిఎస్సీ 1998 వారికి 12 నెలలు జీతం ఒకరోజు గ్యాప్ తో ఇవ్వాలని జనసేన పార్టీ శాసన మండలి సభ్యులు కొణిదెల నాగేంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. చేబ్రోలు జనసేన పార్టీ కార్యాలయం వచ్చిన ఆయన్ను వెలుగు టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిసారు. రెగ్యులర్ కి సంబంధించిన ఫైలును పాత ప్రభుత్వం సర్కిలేట్ చేసి ఆర్థిక శాఖ న్యాయశాఖ ఆమోదం పొందిన తర్వాత తుది నిర్ణయం తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దీనిని రెగ్యులర్ చేయాలని కోరారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మినిమం టైం స్కేల్ లో పనిచేస్తున్న వారికి 12 నెలలు ఒకరోజు గ్యాప్ తో ఇచ్చేవారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని 11 నెలలకు తగ్గించారు. దీనివలన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మినిమం టైం స్కేల్ లో పనిచేస్తున్న కుటుంబాలకు వేసవి సెలవుల్లో జీతాలు లేక కుటుంబాలు రోడ్డున పడి ఇబ్బందులు పడుతూ ఉన్నామని ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లా వెలుగు జ్యోతి కొణిదల నాగబాబుకి విన్నవించారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ తో మాట్లాడి మాట్లాడి 12 నెలలు ఒకరోజు గ్యాప్ తో పునరుద్ధరించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. నియర్ బై రెసిడెన్స్ లో ఎవరైతే మినిమం టైమ్స్ స్కేల్‌లో ఉండి ఇప్పుడు పని చేస్తున్నారో వారందరినీ కూడా యధావిధిగా కొనసాగించాలని, దివ్యాంగులను యధావిధిగా అదే స్థానాల్లో కొనసాగించాలని, పదవి విరమణ వయసు రెగ్యులర్ ఉపాధ్యాయులు మాదిరిగా మినిమం టైం స్కేల్ లో పనిచేస్తున్న వారికి 62 సంవత్సరాలకు పొడిగించాలని కోరారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామని నాగబాబు హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 అర్జీలు



**నందిగామ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో మొత్తం అర్జీలు 13 వచ్చినవి అని తెలియజేశారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ -8,పోలీస్ డిపార్ట్మెంట్ -,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్-1,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ -1,హెల్త్ డిపార్ట్మెంట్ -1,మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ -1లు సదరు అర్జీలను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించే విధముగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అండర్ -19 స్టేట్ ఛాంపియన్షిప్ 2025 విజేత ఎన్టీఆర్ జిల్లా క్రికెట్ టీం



**మైలవరం,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లో ఈ నెల 5, 6 వ తేదీలలో జరిగిన అండర్ -19 స్టేట్ ఛాంపియన్షిప్ 2025 క్రికెట్ పోటీలలో ఎన్టీఆర్ జిల్లా బాలుర జట్టు విజేతగా నిలిచిందని క్రికెట్ సంఘం కార్యదర్శి కె.ఎస్.స్వామి తెలిపారు. 5వ తేదీ ఆదివారం జరిగిన ఫైనల్ లో ఎన్టీఆర్ వర్సెస్ నెల్లూరు జట్లు తలపడ్డాయనీ,టాస్ గెలిచిన నెల్లూరు టీ బ్యాటింగ్ ఎంచుకుందన్నారు. మొదటి బ్యాటింగ్ చేసిన నెల్లూరు టీ 8 ఓవర్ల లో 17 పరుగులకు ఆల్ అవుట్ అయ్యిందనీ,తరువాత సెకండ్ బ్యాటింగ్ చేసిన ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ టీం 3 ఓవర్లో ఒక వికెట్ నష్టానికి 18 పరుగులు చేసి విజయం సాధించిందన్నారు. విజయం సాధించడానికి ముఖ్య కారకులైన లక్కిరెడ్డి అనిమిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ టీమ్ కి ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ ఆర్ డి ప్రసాద్ , ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ కె.ఎస్. స్వామి ,యల్.బి.ఆర్.సి. ఈ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు మరియు ఫిజికల్ డైరెక్టర్ డా. ఎన్. రాజ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ టీం కి సెలెక్ట్ అయిన క్రీడాకారులకు డ్రెస్ , ట్రావెలింగ్, ఫుడ్ ఎకామిడేషన్ కల్పించిన స్పాన్సర్ జై శ్రీ టెక్నాలజీస్ యం డి బండారు ప్రసాద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. సంఘం ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ ఎస్. శ్రీకృష్ణ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి వాళ్లలో ఉన్న టాలెంట్ ను బయటపెట్టాలని,వారికి ఒక భవిష్యత్తు ఇవ్వాలనే ముఖ్య ఉద్దేశంతో వారిని క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎడ్యుకేషన్ తో పాటు స్పోర్ట్స్ వల్ల కలిగి ఉపయోగాలు, స్పోర్ట్స్ కోటాలో నేషనల్స్ లో గాని ఇంటర్నేషనల్స్ లో కానీ సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగం త్వరగా వస్తుందని తెలిపారు. కోచ్ కిషోర్ క్రీడాకారులకు గేమ్ ఎలా ఆడాలి, ఎలాంటి టైంలో ఏవిదంగా బ్యాటింగ్, బౌలింగ్ చేయాలలో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి ఫైనల్ లో విజయ సాధించడానికి ముఖ్య కారకులైన వారి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా "కార్య వర్గ సభ్యునిగా కొప్పినీడి సూర్య ప్రకాష్.



**కృత్తివెన్ను,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వై హెచ్ ఎ ఐ భీమవరం యూనిట్ కార్య వర్గ సభ్యునిగా కొప్పినీడి సూర్య ప్రకాష్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రొఫెసర్ మట్లపూడి సత్య నారాయణ,అధ్యక్షులు ఎం.వి.నరసింహరాజు, ఉపాధ్యక్షులు బోనం పాండురంగారావు, సరిపిడ కల రామరావు, కన్వీనర్ గన్నాబత్తుల శ్రీనివాస్ పూర్వధ్యక్షులు మల్లినీడి బాబీ మరియు మిగిలిన కార్య వర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ముమ్మరంగ సాగుతున్న తెదేపా సభ్యత్వ కార్డుల పంపిణీ...



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు చెరువు కట్ట బజార్, యాదవ బజార్లో తెదేపా సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి సభ్యత కార్డులను పంపిణీ చేశారు, సభ్యత్వ కార్డులు పంపిణీకి తెదేపా కార్యకర్తలు ఉత్సాహం చూపుతూ యాదవ బజార్ పల్లె మొత్తం కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరు ఇంటి నుండి బయటకు వచ్చి ఆనందముతో మా కార్డులు వచ్చినాయా అని ప్రజలు అడిగి తీసుకోవటం కార్యకర్తల్లో నూతన ఆనందాన్ని వెల్లుబుచ్చినారు,రాత్రి తొమ్మిది గంటల 30 నిమిషాల వరకు కార్డులు పంచేవరకు కార్యకర్తలు అక్కడే ఉండటం పార్టీ యొక్క నిబద్ధతకు నిదర్శనం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు కస్టర్ ఇంచార్జ్ నల్లపునేని కొండ వార్డు ఇంచార్జ్ కంభం చిరంజీవి బీసీ నాయకులు బొల్లం లింగయ్య బాడిస మేరయ్య, మూసిపోయిన కృష్ణ, కర్ల, రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని




**నెల్లూరు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా "దమ్ముమీదే, స్టార్ మీరే" అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ )ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన , శక్తివంతమైన , అద్భుతమైన రుచి , పూర్తి స్థాయి దమ్ము ను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో , బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం' తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

## ఎర్ర శ్రీకాంత్ మరణం సిపిఎం పార్టీకి తీరం లోటు

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**సుజాతనగర్, ఎర్ర శ్రీకాంత్ మరణం సిపిఎం పార్టీకి తీరం లోటుఅని ఆయన సంతాప సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా అన్నారుసిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎర్ర శ్రీకాంత్ సంతాపం సభ కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ ఎర్ర శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్ర శ్రీకాంత్ చిన్న వయసు నుండి వామపక్ష భావాల పట్ల ఆకర్షితులే విద్యార్థి సంఘం నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఖమ్మం పట్టణ కార్యదర్శిగా పార్టీకి అనేక సేవలు అందించినాడని వారి కుటుంబం మొత్తం పార్టీ చివరి వరకు సేవ చేసిన వారి కుటుంబంలో కౌన్సిలర్గా పనిచేసినటువంటి అనుభవం ఉందని ఆల్ ఇండియా మహాసభలకు వెళ్లి చివరి రోజు శ్రీకాంత్ అన్న మరణించడం బాధాకరమైన విషయమని అయినప్పటికీ శ్రీకాంత్ ఆశయాలను లక్ష్యాలను సాధించడమే మన ముందున్న కర్తవ్యం అని ఆయన అన్నారు సంతాప సభలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గండమాల భాస్కర్ బచ్చలకూర శ్రీనివాస్ కొండె కృష్ణ కొమర రెడ్డి భూక్యా శంకర్ నల్లగొపు పుల్లయ్య చింతలపూడి సాయి కొలహలం శ్రీధర్ రాజు చేతుల సుందరరావు వీర్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## మాదిగ సంక్షేమ భవన నిర్మాణ నూతన కమిటీ అధ్యక్షులుగా బైరపాక జేసుదాసు చక్రవర్తి,



**జవహర్ నగర్, ఏప్రిల్, 07:**(వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో ఆదివారం జవహర్ నగర్ మాదిగ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా బైరపాక జేసుదాసు చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా పులిపాక తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా మొగిలిపాక పరశురాం, జాయింట్ సెక్రెటరీ గా కొయ్య డ వెంకటేష్, ఆర్గనైజర్ గా మహంకాళి బిక్షపతి,క లకొల్లరమేష్ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఇలాకాంతూ, చింత పరమేష్ పోటీలో గెలుపొందిన సందర్భంగా మాదిగ సంక్షేమ భవన కమిటీ అధ్యక్షులు బైరపాక జేసుదాసు చక్రవర్తి మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాదిగ రక్త బంధువుల సంక్షేమం కోసం మాదిగ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ మాదిగ సంక్షేమ భవనాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ కమిటీ అందరితో చర్చించి నియమ నిబంధనల ప్రకారం సలహాలు సూచనలు తీసుకుంటూ మాదిగ సంక్షేమ అభివృద్ధికి పాటుపడుతూ అందరు సహకారం అందించాలని కోరుతూ, అందరి నిర్ణయం మేరకు వెంపటి భాస్కర్ ను గౌరవ అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సలహాదారులు ఐలన్న, బూడిద వెంకటేష్, ఆనందాస్ ప్రకాష్, యాకస్వామి ,కృష్ణ, గండి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**రాబోయే రోజుల్లో చేపలను ఇతర రాష్ట్ర లకు ఎగుమతి చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు ఉంటాయి**

## మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి

**నారాయణపేట ఏప్రిల్, 07:**(వార్తా ప్రభ)నారాయణపేట పట్టణ కేంద్రంలో ఎస్సార్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మత్స్య సహకార సంఘం మొదటి సర్వసభ్య సమావేశం ఘనంగా ఏ.కాంత కుమార్ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్టు సాయికుమార్ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ పాలుగోన్నారు జిల్లా మత్స్య సహకార సంఘం సభ్యులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు జీవో 69 ద్వారా నాలుగు మినీ రిజర్వార్లు ఏర్పాటు కాబోతున్నాయని తద్వారా మత్స్యసంపద పెరగడం జరుగుతుందని చెప్పారు ఇంకా ఈ యొక్క నారాయణపేట జిల్లా నుంచి రాబోయే రోజుల్లో చేపల ఎగుమతి ఇతర రాష్ట్రాలకు దేశాలకు చేసే విధంగా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేసేలా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని తెలియజేశారు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు త్వరలో మత్స్య మహిళా సంఘాలకు ఫిష్ క్యాంటీన్లు గాని ఫిష్ మార్కెటింగ్ గాని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలిపారు. కుంభం శివకుమార్ రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క జిల్లా మశ సహకార సంఘం చేసే తీర్మానాలు గాని కుంభం శివకుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా మశ సహకార సంఘం సభ్యులు, డైరెక్టర్లు ,ఉపాధ్యక్షులు నరసింహనాయుడు దామరగిద్ద పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప మద్దూర్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ నరసింహ నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి మాజీ మార్కెట్ చేర్మెన్ సరఫ్ నాగరాజు జిల్లా ఆర్టిఏ నెంబర్ పోషల్ రాజేష్ నారాయణపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనగిరి హనుమంతు గౌని సీను తదితరులు పాల్గొన్నారు



# దేశంలో పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూనగర్ లోని రేషన్ షాప్ లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం అయ్యిందని దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రజా ప్రభుత్వం అని రాష్ట్రంలో ప్రతి పేద,మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం,కేఎన్ రాములు,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,శ్రీకాంత్,కుమార్, రంజిత్,నాని,ఎల్లదాస్,దస్తగిర్, జగదీశ్,రాకేష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి.

**- శాసనసభ్యులు అరిక పూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన తొట్ల ప్రకాష్ కుమార్ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 42,000/- నలభై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకి అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుని ఉచిత దంత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి లోని తారానగర్ వీకర్ సెక్షన్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు చందానగర్ లో గల స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,టూత్ పేస్టులు,బ్రష్ లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా దంతక్షయం,దంతాల కోత,చిగుళ్ళ ఇన్ ఫెక్షన్,సూక్ష్మ క్రిములు లేదా బాక్టీరియా వలన దంతవ్యాధుల బారిన పడుతుంటారు. దీనికి కారణాలు చక్కెర అధికంగా ఉన్న ఆహారము తీసుకోవడం వలన,అధిక వేడి లేదా చల్లని పానీయాలు తీసుకోవడం వలన,దంతాలను సరిగా శుభ్రపరచక పోవడం మొదలైనవి. ప్రతి ఒక్కరూ ఉదయము,సాయంత్రము తప్పనిసరిగా రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి. ఆహారం తిన్న వెంటనే నీటితో నోటిని పుక్కిలించి దంతాలను సంరక్షించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 1949 ఏప్రిల్ 7వ తారీఖునుండి ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టడం, చేపట్టవలసిన నివారణా చర్యలపై ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు ఒక ప్రత్యేక నినాదంతో ఈ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు. ఈ థీముయొక్క ప్రధాన ఉద్దేశ్యం తల్లులు మరియు నవజాత శిశువుల ఆరోగ్యం మరియు మనుగడలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం. మాతా,శిశువుల సంరక్షణ,సంక్షేమముయొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడమే అని అన్నారు. ప్రపంచ పెట్టడం,విధాన నిబద్ధత,ఆరోగ్య కార్యకలాపాలపై పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేయడం,ఆరోగ్య కార్యకర్తల సాధికారత,యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ద్వారా అందరికి ఆర్థిక, ఆరోగ్య సేవలు పొందే అవకాశం కల్పించే వ్యూహంగా లక్ష్యాలు ఏర్పరచుకొని పనిచేస్తుంది" అని అన్నారు " పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల వలన మారిన జీవనశైలితో మానవులు అనేక వ్యాధుల బారిన పడి ఆర్థిక మరియు ప్రాణ నష్టములు కూడా జరుగుతూ ఉన్నాయి. ఆరోగ్యమే మహా భాగ్యము కావున మానవుడు సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలిగే అవకాశం ఉంటుంది కాబట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే నిత్య వ్యాయామం, ధ్యానం చేయడంతో పాటు తాజా ఆకుకూరలు,తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ లాంటి బలవర్ధకమైన మరియు అధికంగా పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ధూమపానం,మద్యపానము, మాదకద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండటంతో పాటు ఎక్కువగా నూనె వాడకాన్ని తగ్గించి,జంక్ ఫుడ్లను తినడం మానివేసి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి " అని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,అధ్యాపకులు,విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 7 (వార్తాప్రభ)** : ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 131 డివిజన్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు ఎండి జాకీర్ అధ్వర్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ లోని చింతల్ బస్సు స్టాప్ నుండి ద్వారకా నగర్, మార్కెట్ యార్డ్, కాకతీయ నగర్, మాణిక్య నగర్, అంబేద్కర్ నగర్, శ్రీనివాస్ నగర్, సంజీవయ్య నగర్, రామ కృష్ణ నగర్, బాపు నగర్, శ్రీ రామ్ నగర్, పద్మ నగర్ ఫేస్ -2 వరకు నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి,131 డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్ , రాధ కృష్ణ, పెంటయ్య ముదిరాజ్ సిద్దయ్య, 131 డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత, మహిళా నాయకురాలు సుజాత, అశ్విని, హేమావతి, సంగీత, అంకిత, లత, శ్రీను ,జ్యోతి, అగమ్య, వీరేష్, సాగర్, రాములు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కేంద్ర ప్రాజెక్టులు రాలేదు ఎంపీ,ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ ఏప్రిల్, 07:(వార్తా ప్రభ)** ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ అదిలాబాద్ ఎయిర్ ఫోర్స్, తోపాటు విమానాశ్రయం ఏర్పాటు కోసం గత పదిలుగా చేసిన పోరాటం వల్లే సాధ్యపడింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి సహకరించడం శుభ పరిణామం అని చెప్పారు. త్వరలోనే భూసేకరణ మౌలిక వస్తువుల ఏర్పాటు జరుగుతుందని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా అదిలాబాద్ జిల్లాపై దృష్టి సారించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే జిల్లాకు రావలసిన కేంద్ర ప్రాజెక్టులు రాలేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బీజేపి ఎంపీ,ఎమ్మెల్యే గెలిస్తే ఏమవుతుందని అన్న నాయకులకు ఎయిర్ ఫోర్స్, ఎయిర్ షిఫ్ట్ సమాధానం .

వార్తా ప్రభ

# హైదరాబాద్

## శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రామకోటి పుస్తకాల పంపిణీ....



**జగద్గిరిగుట్ట ఏప్రిల్ 7 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట మగ్దుం నగర్ లోని ఆంజనేయస్వామి ఆలయంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బచ్చు మౌనిక ఆంజనేయులు సహకారంతో ఆదివారం రామకోటి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన నాయకులు కొలుకుల జైహింద్, ఎస్సై శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వేసవికాలంలో చిన్నారులలో దైవభక్తిని పెంపొందించడానికి శివాజీ యూత్ అసోసియేషన్ చేసిన ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు శివకుమార్ గన్నారం, సతీష్ షిండే, ఆంజనేయులు గుప్తా, బాచు మౌనిక, వీరేష్, శ్రీ సాయిలు, యశ్వంత్, కూర రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం,





**కీసర, నాగారం, ఏప్రిల్, 07:**(వార్తా ప్రభ)కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని హెవెన్ టౌన్ కాలనీ లో జరిగినటువంటి శ్రీరామనవమి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాములు వారి కల్యాణ మహోత్సవములో కమిటీ సభ్యులు. బండారిరమేష్, అధ్యక్షులు పిట్టల ఈదయ్య మహేష్, కే. రాజు, నరసింహ, మాధవరెడ్డి. గణేష్.. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్. కిషోర్, మరియు కాలనీవాసులందరూ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. హ్యాపీ గ్రూప్ అఫ్ కంపెనీ చైర్మన్ మరియు ఫౌండర్ టి.క్రాంతి కుమార్, ముఖ్యఅతిథిగా కళ్యాణానికి హాజరై కట్నకానుకలు సమర్పించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 7 (వార్తాప్రభ):** కొత్తగూడెం,భద్రాచలం రోడ్డు ట్రైన్ డ్రైవర్ల సమస్యలపై మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె కాజా బాబా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 110 కే ఎం పి హెచ్ ఎక్కువ వేగంతో నడిపే రైళ్లను హై స్పీడ్ రైలుగా పరిగణించాలని, పనిచేసే కిలోమీటర్ల తో సంబంధం లేకుండా ఈ ఎం యూ/ఎం ఈ ఎం యూ యొక్క కో ఎల్ పి లను మోహరించాలనిఅన్ని లోకోలా సి వి వి ఆర్ స్ లను తొలగించాలని అన్నారు లోకోలో టూల్ బాక్స్ తో పాగ్ సేఫ్ పరికరం మరియు డిటోమీటర్లు అందించాలి తెలిపారు మరెన్నో సమస్యలపై పరిష్కారం చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో ఓం కుమార్ బి .పుల్లయ్య నరేష్ ఇంతియాజ్ ఎన్ రాజేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండి ఎన్ బలరాం నాయక్ ని సన్మానించిన భీమ్ సేన ప్రెస్ క్లబ్ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**మణుగూరు మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ సోమవారం నిర్వహించిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ ఐఆర్ఎస్, ఓసి టు నూతన సైట్ ఆఫీస్ దగ్గర జరిగిన సభను ఉద్దేశించి మాట్లాడుతూ 2024 -25 సంవత్సర నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం 127 లక్షల టన్నులు సాధించిన మణుగూరు ఏరియా కార్మికులకు కార్మిక సంఘాలకు , ట్రేడ్ యూనియన్ నాయకులకు , సూపర్వైజర్లకు అధికారులకు శుభాభినందనలు తెలియజేశారు. ఇదే విధంగా అంకితభావంతో పనిచేసి మణుగూరు ఏరియా ఉత్పత్తి, ఉత్పత్తి కథలో ముందు ఉండాలని సూచించారు. అనంతరం కార్మికులతో కలిసి క్యాంటీన్లో టిఫిన్ చేసిన అనంతరం నూతనంగా చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశాడు. ఈ సందర్భంగా మణుగూరు భీమ్ సేన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఎండీ బలరాం నాయక్ ఐఆర్ఎస్ ని ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ఎడిటోరియల్

## ప్రపంచమంతా ట్రోలింగ్ మీదనే బిజినెస్ చేస్తుందా?

ట్రోలింగ్.. ఈ పదం వినగానే చాలామందికి నవ్వు వస్తుంది. కొందరికి చిరాకు వస్తుంది. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇదే ట్రోలింగ్ ఒక పెద్ద వ్యాపారంగా మారిపోయిందా అనే సందేహం కలుగుతోంది. అవును, మీరు విన్నది నిజమే. డొనాల్డ్ ట్రంప్ నుంచి మొదలుకొని, తెలుగు రాష్ట్రాల్లోని అలేఖ్య చిట్టీ పికిల్స్ వరకు, ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకంగా ట్రోలింగ్‌ను ఉపయోగించుకుంటూ తమ వ్యాపారాలను పెంచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. టెస్లా అధినేత ఎలన్ మస్క్ తన కార్లను విక్రయించడానికి ఏకంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఒక టెస్లా కారు కొనిపించారు. ట్రంప్ ఆ కారులో హల్ చల్ చేయడంతో అది పెద్ద ఎత్తున ట్రోలింగ్‌కు గురైంది. కానీ, అదే టెస్లాకు భారీ విజయాన్ని అందించింది. ఒక అధ్యక్షుడే కొన్నాడు కాబట్టి, అమెరికాలో టెస్లా కార్లకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగింది. అందరి నోళ్లలోనూ నానింది. ఇదోరకం ట్రోలింగ్ బిజినెస్ ట్రెండ్ అని విశ్లేషకులు అంటున్నారు. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల పరిస్థితి చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. చాలామందికి ఈ యాప్‌ల గురించి తెలియదు. కానీ, సెలబ్రిటీలు వాటిలో నటించడం, నెటిజన్లు వాటిని ట్రోల్ చేయడం వల్ల అవి బాగా ప్రాచుర్యం పొందాయి. తద్వారా, అసలు బెట్టింగ్ యాప్‌లు ఉన్నాయని, వాటి ద్వారా లక్షలు సంపాదించవచ్చని చాలామందికి తెలిసింది. ఇది బెట్టింగ్ యాప్‌ల వ్యాపారానికి భారీ ఊపునిచ్చింది. అమెరికాలో 'నా అన్వేషణ' అనే యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న అన్వేష్ కూడా ఇదే పంథాను అనుసరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలుగులో పాపులర్ అయిన వారు చేస్తున్న బెట్టింగ్‌లను ట్రోల్ చేస్తూ, వారిని తిడుతూ వీడియోలు చేస్తూ తన ఛానల్ వ్యూస్‌ను, తద్వారా తన వ్యాపారాన్ని పెంచుకుంటున్నాడని ఇతర యూట్యూబర్లు ఆరోపణలు గుప్పించారు.. తమపై ట్రోలింగ్ తోనూ ఆయన బిజినెస్ పెంచుకుంటున్నాడని అంటున్నారు. ఇటీవల యువ నటుడు ప్రియదర్శి కూడా తన కొత్త సినిమా ప్రమోషన్‌లో భాగంగా 'అలేఖ్య చిట్టీల'పై ట్రోలింగ్ చేసి తన సినిమాకు హైప్ తెచ్చుకునే ప్రయత్నం చేశాడని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.. సినిమా విడుదల కాకముందే దాని గురించి చర్చ జరిగేలా ఇలా ఈ టాపిక్ ను వాడేశాడని..దీని ద్వారా ఎక్కువ మంది ప్రేక్షకులను ఆకర్షించవచ్చని చేసినట్టుగా విమర్శలు వచ్చాయి. టాలీవుడ్‌లో భారీ బడ్జెట్ సినిమాల విషయంలో కూడా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. సినిమాకు సంబంధించిన ఒక చిన్న క్లిప్‌ను విడుదల చేసి, దానిని సోషల్ మీడియాలో ట్రోల్ చేసేలా చేస్తున్నారు. దీనివల్ల సినిమాకు ఉచితంగా పబ్లిసిటీ వస్తుంది, తద్వారా విడుదల తర్వాత మంచి ఓపెనింగ్స్ వస్తాయి. ఒక యంగ్ హీరో అయితే ఏకంగా ఒక న్యూస్ ఛానల్‌కు వెళ్లి యాంకర్‌తో గొడవ పెట్టుకున్నాడు. మరోసారి రోడ్డు మీద ఒక స్పూఫ్ చేశాడు. ఇవన్నీ కూడా తన సినిమాకు పబ్లిసిటీ కల్పించి, వ్యాపారం పెంచుకోవడానికి చేసిన ట్రోలింగ్ స్టంట్లే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చివరగా, రాజమండ్రికి చెందిన అలేఖ్య చిట్టి గురించి మాట్లాడుకుందాం. వారు ఇంట్లో పచ్చళ్లు తయారు చేసి అమ్ముకుంటూ ఉండగా, ఒక ఆడియోలో నోరుపారేసుకోవడం వల్ల కొందరు వారిని ట్రోల్ చేశారు. మీడియా దీనిని హైలైట్ చేసింది, చర్చలు జరిగాయి, చాలామంది వారిని తిట్టిపోశారు. కానీ, ఆ ట్రోలింగ్ ఇప్పుడు వారికి మంచి వ్యాపారాన్ని తెచ్చిపెట్టింది. వారి పచ్చళ్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది, వారు పాపులర్ అయిపోయారు. అసలు ఎవరో కూడా తెలియని వీళ్లను బాగా ట్రోల్ చేసి వారికి ఇంతటి క్రేజ్ తెచ్చిపెట్టారని ట్రెండ్స్ చూస్తే మనకు అర్థం అవుతోంది. మొత్తానికి, ప్రపంచవ్యాప్తంగా ట్రోలింగ్ అనేది ఒక శక్తివంతమైన మార్కెటింగ్ సాధనంగా మారుతోంది. ప్రజల దృష్టిని ఆకర్షించడానికి, తమ ఉత్పత్తులను లేదా తమను తాము ప్రాచుర్యంలోకి తెచ్చుకోవడానికి చాలామంది దీనిని తెలివిగా ఉపయోగిస్తున్నారు. అయితే, ఈ ట్రెండ్ ఎంతవరకు కొనసాగుతుందో చూడాలి. ట్రోలింగ్ ఎల్లప్పుడూ సానుకూల ఫలితాలను ఇస్తుందా లేదా ప్రతికూల ప్రభావాలను కూడా కలిగిస్తుందా అనేది వేచి చూడాలి. కానీ ప్రస్తుతానికైతే, ప్రపంచమంతా ఏదో ఒక రకంగా ట్రోలింగ్‌తో వ్యాపారం చేస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కు వ్యతిరేకంగా ముస్లింలు నిరసన ర్యాలీ




**మచిలీపట్నం ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మచిలీపట్నంలో ముస్లింల నిరసన ర్యాలీ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ ర్యాలీలో కొంతమంది రాజకీయ నాయకులు పాల్గొన్నారు. రాజుపేట షాదీ ఖానా నుండి కోనేరు సెంటర్ వరకు ర్యాలీ లో ముస్లింలు కదం తొక్కారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వందల సంఖ్యలో పాల్గొన్న ర్యాలీ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు మద్దతు తెలిపిన సిపిఐ, సిపిఎం, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో వివిధ ముస్లిం సంఘాలు సిపిఐ ,సిపిఎం చేపట్టిన సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చు పెట్టి వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదించి ముస్లిం సమాజ ఆత్మాభిమానానికి తూట్లు పొడిచారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముస్లింల ఓట్లతో గద్దెనెక్కి సవరణ బిల్లుకు మద్దతు తెలపడం క్షమించరాని నేరం పరిగణిస్తామని కూటమి నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారు అన్నారు. ఈ సవరణను రద్దు చేయకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు ర్యాలీలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం అన్ని మస్జిదుల కమిటీలు, ముస్లిం సమైక్యవేదిక సభ్యులు, ముస్లిం మహిళల తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన

**జగ్గయ్యపేట ఏప్రియల్ 7 (వార్తప్రభ)**భీమవరం బార్ అసోసియేషన్ న్యాయవాది బంటుమిల్లి కృష్ణ పై దుండగులు అత్యంత కిరాతకంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ 'న్యాయవాదుల రక్షణ చట్టం' అమలును విజ్ఞప్తి చేశారు

## ప్రేక్షకులను హత్తుకునేలా చేసిన రామాయణ ఆంగికాభినయ ప్రదర్శన



కీలక కైకేయి పాత్ర దారి చిరంజీవి వేదుల కృత్తిక తో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులు





**విశాఖపట్నం, ఏప్రిల్ 7 (వార్తాప్రభ):** శ్రీరామనవమి సందర్భంగా విశాఖపట్నం నగరంలోని అతిపెద్ద గాజువాక సెలెస్ట్ అపార్ట్మెంట్లో ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణం వందలాది నివాసితుల మధ్య అత్యంత వైభవోపేతంగా జరిగింది. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరి ంపజేశాయి. ముఖ్యంగా రామాయణ ఆంగికాభినయ ప్రదర్శన ప్రేక్షకులను హత్తుకునేలా చేసింది. రామాయణ కావ్యం లోని మొత్తం సారాంశాన్ని కీలక ఘట్టాలతో 25 మంది చిన్నారులు వివిధ పాత్రలలో కేవలం 45 నిమిషాలలో కళ్లకు కట్టినట్లు చూపడం జరిగింది. ఈ కార్యక్రమా నికి హాజరైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు చిన్నారులను అభినందిస్తూ.... నైతిక విలువలు కలిగిన నీతి నిజాయితీని వ్యక్తిత్వాన్ని పెంపొందించే చరిత్రతో పాటు ముఖ్యంగా పురాణాలను మరిచిపోతున్న ఈ రోజుల్లో ఇలాంటి రూపకాలు ముఖ్య సందర్భాలలో అపార్ట్మెంట్లు, కాలనీలు, విద్యాసంస్థల్లో కూడా ప్రదర్శనమయ్యేలా చూడాలన్నారు.

## రైతులు, ఎంఎస్ఎంఈ ల మార్కెట్, డిజిటల్ వృద్ధి కి ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం




**రాజమండ్రి: ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్ ) సహకారంతో భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ మేరకు సెర్ప్ ఆంధ్రప్రదేశ్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసింది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూఈ సదస్సులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓలు)కు అవసరమైన మార్కెట్ పరిజ్ఞానం , డిజిటల్ సాధనాలు వారి వ్యాపారాలను విస్తరింప చేయడానికి వ్యూహాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి సారించిందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రైవేట్ లేబుల్ కిరాణా వ్యాపారానికి సోర్సింగ్ అవకాశాలను కూడా వర్క్‌షాప్ నొక్కి చెప్పిందన్నారు. దీని వలన రైతులు, వ్యవసాయ వ్యాపారాలు జాతీయ మార్కెట్ అవకాశాలను పొందగలుగుతాయని అన్నారు. ఈ భాగస్వామ్యం లో భాగంగా ఎంఎస్ఎంఈ లు, వ్యవసాయ వ్యాపారాలు, రైతు సంఘాలకు వ్యూహాత్మక మార్కెట్ అనుసంధానిత , ఇ కామర్స్ ఏకీకరణకు తోడ్పాటు అందించడం ద్వారా మద్దతు ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలోని చిన్న వ్యాపారాలు మరియు రైతులకు స్థిరమైన వృద్ధి, జీవనోపాధి కల్పన మరియు ఆర్థిక చేరికను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాలు రైతులకు మద్దతు ఇవ్వడం ఫ్లిప్‌కార్ట్ లక్ష్యంలో అంతర్భాగం అని, తాము దృష్టి సారించిన అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అన్నారు. సెర్ప్ తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, వ్యవసాయ వ్యాపారాలు , గ్రామీణ వ్యాపారులకు అవసరమైన సాధనాలు, పరిజ్ఞానం మరియు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి పరిధిని విస్తరించడానికి మరియు విజయం సాధించడానికి అవకాశాలను కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## సర్వజన ఆస్పత్రిలో ఆరోగ్యం పై అవగాహన సదస్సు

ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణాజిల్లా సీనియర్ సివిల్ జడ్జి






**మచిలీపట్నం ఏప్రిల్ 7 (వార్తాప్రభ):** ప్రజలందరూ మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండి, ప్రశాంతమైన, వాతావరణంలో సంతోషకరమైన జీవితాలను గడపాలనేదే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ లక్ష్యమని మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి సూపరిటెండెంట్ ఆశాలత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సోమవారం ఆరోగ్యం పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమమేనని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ రామకృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ రామకృష్ణయ్య మాట్లాడుతూ మనిషికి అతి ముఖ్యమైనది ఆరోగ్యంగా ఉండటమేననీ అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యం ప్రతి మనిషి యొక్క హక్కు అని అన్నారు. శారీరక ఆరోగ్యంతో ఉంటేనే మానసిక ఆరోగ్యని పొంది మనిషి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిటెండెంట్ శ్రీనివాస్, మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి ఆర్ఎంఓ నిరంజన్, ప్రముఖ సీనియర్ న్యాయవాది, వైద్య కళాశాల వైద్య విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి

### కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన

### డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన కమిషనర్



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 7(వార్తా ప్రభ ప్రతినిధి):** ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కొండపల్లిఅత మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్, బిగ్ టీవీ సంయుక్త ఆధ్వర్యంలో కొండపల్లిలో సోమవారం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం



సంతోషకరమన్నారు. ప్రజలు ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రసూతి, స్త్రీల వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.మైత్రి మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం గర్భిణులు వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎం.నవీన్ కుమార్ మాట్లాడుతూ కాలుష్యం వల్ల చాలా మంది గుండెపోటుకు గురవుతున్నారు. ఆహార నియమాలు పాటించడంతో పాటు వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మామిడి రత్నమోహనరావు మాట్లాడుతూ మెగా మెడికల్ క్యాంపులో ఎక్కువ మంది మోకాలు నొప్పులతో బాధపడే వారిని గుర్తించామన్నారు. ఎముకల సాంద్రత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 200 మందికి బ్లడ్ షుగర్, సీరంక్రియాటినిన్, బోన్ డెన్సిటోమెట్రీ (ఎముకల్లో సాంద్రత), కార్డియాలజీస్టు పరీక్ష, ఈసీజీ, ఎకో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ మామిడి సీతారామారావు, అనస్థీషియా డాక్టర్ పల్లవి, జనవిజ్ఞాన వేదిక కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాలో పలువురు జడ్జీలు బదిలీ

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక విశాఖపట్నం బదిలీ

**మచిలీపట్నం ఏప్రిల్ 7 (వార్తాప్రభ)**ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో 54 మంది జిల్లా జడ్జిలను అదుపు జిల్లా జడ్జిలను బదిలీజేస్తూ రాష్ట్ర హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. బదిలీ అయిన న్యాయమూర్తులు ఏప్రిల్ 21 తేదీ లోపు చార్జ్ తీసుకోవాలని తీసుకోవాలని ఆదేశాల లో వివరించారు. కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను చిత్తూరు జిల్లా జడ్జిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మచిలీపట్నం మొదటి అదనపు జిల్లా చిన్నంశెట్టి రాజును విశాఖపట్నం జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. మచిలీపట్నం ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి ఎస్. చిన్న బాబును అనంతపురం పొక్స కోర్టుకు బదిలీ చేశారు. విశాఖపట్నం జిల్లా వ్యాట్ కోర్ట్ అప్పలెట్ జడ్జిగా ఉన్న జి గోపిని కృష్ణాజిల్లా జడ్జిగా బదిలీ చేశారు. మచిలీపట్నం ఎస్సీ ఎస్టి కేసులు విచారించే పదవ అదనపు జిల్లా జడ్జి ఎస్. చిన్న బాబును అనంతపురం పొక్స కోర్టు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా లాప్టాప్ లు పంపిణీ



**మచిలీపట్నం ఏప్రిల్ 7 (వార్తాప్రభ):** రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే లాప్టాప్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దివ్యాంగులను కోరారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా లాప్టాప్ లు పంపిణీ చేశారు. లాప్టాప్ లు పొందిన వారిలో కనుపర్తిపూడి రోహిత్, కాగిత విష్ణు సాయి, సింధు నాగబాబు, నోతక్కి కృష్ణకుమారి, జరుగు సుమతి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత లాప్టాప్లను అందరూ సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు పాల్గొన్నారు.

## చిన్నారిని దత్తత తీసుకున్న తెలంగాణ దంపతులు



**మచిలీపట్నం ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**దత్తత తీసుకున్న చిన్నారి ఆదిత్య పోషణ, సంరక్షణకు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దత్తత తీసుకున్న తల్లిదండ్రులను కోరారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో హైదరాబాద్ కు చెందిన పి అజయ్ కుమార్, శ్వేతా నిగమ్ ల కు మచిలీపట్నం నగరంలోని శిశు గృహలో ఉన్నటువంటి సంవత్సరం వయసు గల ఆదిత్య అనే బాలుడిని అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారి బాలుడిని దత్తత తీసుకున్నందుకు దంపతులిద్దరిని అభినందించారు. ఇకపై ఆ బాలుడి సంరక్షణ బాధ్యత పూర్తిగా వారిపై ఉందన్నారు. 2021 లో దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వ దత్తత అధికృత సంస్థ- కారా అనుమతి లభించడంతో నేడు జిల్లా కలెక్టర్ నుండి ఆ చిన్నారిని దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎంఎన్ వాణి, నోడల్ అధికారి భానుమతి, పరిపాలన అధికారీ అర్చిస్మ, ఎన్ఐసిపిఓ ప్రశాంతి, కేసు వర్కర్ ప్రేమ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పంతులమ్మకు ఉపాధి కల్పించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇస్లాంపేట మౌలానా ఆజాద్ హైస్కూల్ లోని పంతులమ్మ షేక్ నూర్జహాన్ కు సుజనా ఫౌండేషన్ ప్రతినెల పదివేల రూపాయల జీతం అందిస్తున్నారు. గతంలో బాపనయ్య స్కూల్లో పనిచేసి అనివార్య కారణాల వలన ఉపాధి కోల్పోయిన పంతులమ్మ నూర్జహాన్ జీవనోపాధి కష్టం అవుతుండటంతో డీఎస్సీ అర్హత ఉన్న తనకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే సుజనా చౌదరిని కోరారు. మౌలానా ఆజాద్ హైస్కూల్ లో ఉర్దూ మీడియం విద్యార్థులకు సేవలందించాలని సుజనా చౌదరి సూచించడంతో పాఠశాలలో ఉర్దూ టీచర్ గా తమ సేవలను అందిస్తున్నారు. అంతేకాకుండా సుజనా ఫౌండేషన్ వారు ప్రతి నెల రూ 10,000 వేల జీతాన్ని కూడా ఇస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను అధ్యాపకురాలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఉపాధి కల్పించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి టీచర్ నూర్జహాన్ సోషల్ మీడియా వేదికగా ధన్యవాదములు తెలియజేశారు.

# వ్యూహాత్మక ఆలోచనలతో వ్యాపారాభివృద్ధి

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7:(వార్తా ప్రభ ప్రతినిధి)**మారుతున్న వినియోగదారుల ఆలోచనలు, అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక పద్ధతుల్లో వ్యాపారాన్ని నిర్వహించినప్పుడే వ్యాపారసంస్థలు అభివృద్ధి చెందుతాయని ప్రముఖ వ్యాపారవేత్త ఇంటర్న్ స్టంపు సంస్థ సీఈఓ డి.శరత్ కుమార్. కెబిఎన్ కళాశాల పి.జి విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఎం.బి.ఎ. విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలపై అవగాహన కలిగించే 'మీట్ ద సీఈఓ' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శరత్ కుమార్ మాట్లాడుతూ వ్యాపార ప్రపంచంలో విజయాన్ని సాధించేందుకు కేవలం పాఠ్య విజ్ఞానం సరిపోదని, ఆలోచనాత్మకంగా సమస్యలను విశ్లేషించే సామర్థ్యం, ఆర్థిక విషయాలపై అవగాహన, సమర్థవంతమైన నాయకత్వం, బృందంతో పని చేసే నైపుణ్యాలు పూర్తిస్థాయిలో అవసరమన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ప్రెజెంటేషన్ స్కిల్స్ కూడా ప్రొఫెషనల్ జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థి స్థాయి నుంచే ఈ నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విజయవంతమైన స్టార్టప్స్, కంపెనీలను పరిశీలిస్తూ అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ అనుభవం పొందాలని సూచించారు. పి.జి. విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ టైం మేనేజ్మెంట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, ఎథిక్స్ వంటి వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా వ్యాపార రంగంలో విజయాలు తేలికగా సాధించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఇంటర్న్షిప్‌లు, నెట్‌వర్కింగ్ అవకాశాలు విద్యార్థులలో పరిశ్రమపై అవగాహనను పెంచుతాయన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ మార్కెట్ విశ్లేషణ, పోటీదారులపై అవగాహన కలిగించేందుకు ప్రాజెక్టులు, కేస్ స్టడీలను వినూత్నంగా సమర్పించాలన్నారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ లో విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు శరత్ కుమార్ లైవ్ ఉదాహరణల ద్వారా విశ్లేషణ చేస్తూ సమాధానాలు చెప్పారు. ఎంబిఎ విభాగాధిపతి రవికిరణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 07( వార్తా ప్రభా ప్రతినిధి):** కొండపల్లి పురపాలక పరిధిలోని బీసీ, ఈబీసీ, కమ్మ, వైశ్య కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 8న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పురపాలక కమిషనర్ బి.రమ్యకీర్తన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు రెండు జతల అప్లికేషన్ ఫారంలు, రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రెండు పాస్ పోర్టు ఫోటోలు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తో మంగళవారం ఉదయం 10 గంటలకు కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు.

## బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు.

**బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్**



**కృత్తివెన్ను ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ సోమవారం బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామం లో ఐపీఎల్ బెట్టింగ్ ,మహిళలపై నేరాలు , పోక్స్ చట్టం,రోడ్ సేఫ్టీ మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ కుమార్ మాట్లాడుతూ యువత ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మరియు ఇతర సామాజిక నేరాల కు పాల్పడ రాదని అలాగే మహిళలపై లైంగిక వేధింపులు చేసిన జూద క్రీడలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .యువత సామాజిక స్పృహను కలిగి మంచి నడవడిక కలిగి ఉండాలని ఉద్బోధించారు. గ్రామాలలో నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టడంలో కొంతమేర సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పలువురు కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి పరామర్శ



**కోడూరు, ఏప్రిల్ 7 (వార్తా ప్రభ) :**కోడూరు మండలంలో పలువురు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు.ఇటీవల కోడూరు 9వ, వార్డులో మృతి చెందిన చేబోయిన కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను, అదే వార్డులోమృతి చెందిన దేవనబోయిన భారతరావు, కుటుంబ సభ్యులను,ఉల్లి పాలెం మృతి చెందిన ఉప్పాలయేసు కుటుంబ సభ్యులను,నక్కవానిదారి గ్రామంలో జరుగు లక్ష్మీవర్ధన్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యేసింహాద్రి రమేష్ బాబు పరామర్శించి మృతుల పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పరిసె మాధవరావు, బడే సూర్యనారాయణ, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చింత కోళ్ల వాసులకు త్రాగునీరు



**కోడూరు, ఏప్రిల్ 7 (వార్తా ప్రభ) :**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం కోడూరు మండలం చింత కోళ్ల గ్రామస్తులకు వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు అందించారు. అవనిగడ్డ నియోజవర్గంలోని తీర ప్రాంత గ్రామాల ప్రజలకు వేసవిలో ఏ విధమైన త్రాగునీటి ఇబ్బంది రాకుండా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తున్నారు. సోమవారం చింతకోళ్ల గ్రామ ప్రజలకు ఇరవై వేల లీటర్ల త్రాగునీరు అందించారు.యువ నాయకులు వెంకట్రామ్ త్రాగు నీటి సరపరాను పర్యవేక్షించారు.

# హాట్స్ ఆఫ్ సీఐ సార్

● స్వయంగా ట్రాఫిక్ బోర్డులను నిలబెట్టేందుకు రాళ్లు మోసిన సీఐ ● రింగ్ సెంటర్లో ట్రాఫిక్ ఎస్ఐ నియామకం తో ట్రాఫిక్ కష్టాలకు చెక్ ● ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టి, ప్రమాదకరంగా ఉన్న డివైడర్ వద్ద బోర్డులు ఏర్పాటు చేసి విస్తృత సేవలు అందిస్తున్న సీఐ చంద్రశేఖర్

**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 07(వార్తా ప్రభా ప్రతినిధి):**మండల పరిధిలోని గుంటుపల్లి రమేష్ నగర్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం డివైడర్ వద్ద ఏర్పాటుచేసిన బార్కెట్లు పడిపోవటంతో స్వయంగా ఇబ్రహీంపట్నం సిఐ చంద్ర శేఖర్ రాళ్లను మోసుకొచ్చి భారికేట్లలకు రాళ్లు ఏర్పాటు చేసి నిలబెట్టారు. తీసుకున్న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ఏళ్ల తరబడి ఉన్న ట్రాఫిక్ సమస్యను, తీర్చి వాహన చోదకుల మననలను పొందారు. మరోవైపు ప్రమాదకరంగా ఉండి నిత్యం ప్రమాదాలు జరిగే డివైడర్ల వద్ద బార్కెట్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నియంత్రించ గలిగారు. రాత్రి 12 గంటల సమయంలో సైతం గస్తీ నిర్వహిస్తూ, హైవే పైన నిత్యం పర్యవేక్షిస్తు న్నారు.ఇబ్రహీంపట్నం సిఐగా చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత చిరకాల సమస్యలు గుర్తించి వాటి నిర్మూలనకు చర్యలు చేపట్టి వ్యవస్థల ప్రతిష్టతకు తన వంతు కృషి చేస్తున్న సిఐ కు స్థానిక ప్రజల నుండి ప్రశంసలు, అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.




# ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలి

**వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బ తీసిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కుందావారి కండ్రికలో కల్లాలు, రహదారులపై నిల్వ ఉంచిన ధాన్యాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతన్నలకు.. తడిచిన ధాన్యం ఆరబెట్టేందుకు అవుతున్న ఖర్చు తడిచి మోపెడవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారని.. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవటం దుర్మార్గమన్నారు. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లా రైతులకు ప్రభుత్వం నుంచి సరైన భరోసా లభించడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం చెప్పేది ఒకటి.. క్షేత్రస్థాయిలో జరుగుతోంది మరోకటని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ రవాణా వాహనాలు ఏర్పాటు చేయకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఓవైపు ముమ్మరంగా వరికోతలు సాగుతూ కల్లాలపై ధాన్యం రాసులు, బస్తాలు పేరుకుపోతుంటే.. రవాణా సదుపాయం లేక రైతన్న తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోవైపు వాతావరణం రైతులను కలవరపెడుతోందన్నారు. కష్టపడి పండించుకున్న పంట ఏమవుతుందోనంటూ అన్నదాతలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇదే అదనుగా రూ. 1,740 పలికే 75 కేజీల ఏ గ్రేడ్ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులు రూ. 1,400 అంత కన్నా తక్కువకు కొంటూ అన్నదాతలను దోచుకుంటున్నారని చెప్పారు. అదే గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మార్చిలోనే రబీ ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని.. పైగా తేమ 26 నుంచి 30 శాతం ఉన్నా గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవటం బాధాకరమన్నారు. పైకి రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పటం తప్ప ఇప్పటివరకు వ్యవసాయ, పౌర సరఫరాల అధికారులు కనీసం వచ్చి చూసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సంచులు, రవాణా వాహనాలు ఏర్పాటు చేయాలని కోరారు. అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తే వైసీపీ తరపున పోరాడి అండగా నిలబడతామన్నారు. ఆయన వెంట యరగొర్ల శ్రీరాములు, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవిరెడ్డి మంగారెడ్డి, వి. రాము, నల్లమోతు చినబాబు, పామర్తి వెంకయ్య, ఎం. రవీంద్రరెడ్డి, మేడా రమేష్, జాజుల నాగేశ్వరరావు, రైతులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం

**విజయవాడ పశ్చిమ మార్చి 7: (వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీరామనవమి సందర్భంగా సోమవారం సాయంత్రం కొత్తపేటలో శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,బీసీ రాష్ట్ర నాయకులు పోతిన వెంకట మహేష్, సి బిఐ స్పెషల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంప్రసాద్ బాబు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాముల వారిని కనులారా దర్శించి ఆనందపరవశులయ్యారు. రథోత్సవంలో బంక కొండలరావు బేతాళం నుంచి బృందం వారి గజకర్ణ గోకర్ణ ,టక్కు టమారి విచిత్ర వేషధారణలు , బేతాళ నృత్యాలు భక్తులను అలరించాయి. అలాగే సింహాద్రి సేవాసమితి, పోతిన దాసు సేవా కమిటీ వారు కనక తప్పెట్లను ప్రదర్శించారు. రథోత్సవం జరిగిన వీధులన్నీ జైశ్రీరామ్ నినాదాలతో మిన్నంటాయి.ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి) , దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి



రాజా, శీరం వెంకటరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కమిటీ సభ్యులు పోతిన సాంబశివరావు, పోతిన వెంకట ధర్మారావు, పణుకు రమ, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కార్యాలయంలో రూ 5 లక్షల ఎల్ఓసి పత్రం అందజేత




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భవానిపురం హెచ్ బీ కాలనీలో నివాసముండే పతంగి ఝాన్సీ కొంతకాలంగా కిడ్నీ మరియు ఊపిరితిత్తుల వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు మరింత మెరుగైన వైద్యం చేయాలని వైద్యులు సూచించారు. చికిత్సకు అయ్యే డబ్బు వారి వద్ద లేకపోవడంతో టిడిపి మాజీ కార్పొరేటర్ గుండారపు హరిబాబును సంప్రదించారు. ఆయన భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. ఈ మేరకు సోమవారం మంజూరైన రూ 5 లక్షల ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని బాధితురాలు తనయుడు శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు.త్వరితగతిన మంజూరుకు సాయం చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపాడు.ఎన్డీఏ కూటమి నేతలు దుర్భేసుల హుస్సేన్, అలుగుండ్ల సుబ్బారెడ్డి, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ సేవా సమాజం ఆధ్వర్యంలో అన్నదానం

**పాల్గొన్న ఎన్ టీ ఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అల్లూరి సీతారామరాజు కల్చరల్ ఆర్గనైజేషన్, సీతారామ సేవా సమాజం ఆధ్వర్యంలో విద్యాధరపురం చెరువు సెంటర్ ప్రాంతంలో సోమవారం శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని సీతారామ సేవా సమాజం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ మైలవరపు దుర్గారావు,ఎన్డీఏ కూటమి నేతలు రెడ్డిపల్లి రాజు, మైలవరపు కృష్ణ, గంధం అంజి, గణపాల గోపి, పల్లపోతునాగు, కుందనాల ఫణి, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చిపులుసు ప్రసాద్,సోమేశ్వరరావు, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరి దీక్షకు -సిపిఐ నాయకుల సంఘీభావం....



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ ప్రెసిడెంట్ మరియు చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ సోమవారం ఉదయం నుండి చెరుకూరి ఓల్గా అకాడమీలో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దేవుడు వరం ఇచ్చినా పూజారి ఆచరించకపోవడం బాధాకరమని, 2015,2018 సంవత్సరాల కాలంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓల్గా ఆర్చరీ అకాడమీ అంతర్జాతీయ ప్రమాణాలతో వసతులు కల్పించి, శిక్షకులకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా వేతనాలు, మరియు వసతులు కల్పించమని, చెరుకూరి సత్యనారాయణకి సొంత ఇంటి నిర్మాణం చేయించి, గౌరవంగా జీవించేందుకు తగిన అన్ని సౌకర్యాలు కల్పించాలని స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేసేందుకు శ్యాప్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలియజేసిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## వైకాపా జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడిగా పచ్చిగోళ్ల వెంకటరత్న రాజు




**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 07(వార్తా ప్రభ ప్రతినిధి)** :వైయస్సార్సీపి ఎన్టీఆర్ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నం కు చెందిన పచ్చిగోళ్ల వెంకటరత్న రాజు (పండు) నియామ కమయ్యారు. దీనికి సంబంధించిన నియమాక పత్రం సోమవారం నాడు అందుకున్నారు. పండు వైకాపాలో క్రియాశీలకంగా పనిచేస్తూ అందరి చేత గుర్తింపు పొందారు. పండు చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం గుర్తించి ఎన్టీఆర్ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడిగా అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాటం చేస్తానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కు,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ కు, మైలవరం నియోజక వర్గ ఇన్చార్జి జోగి రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు పండు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు రాజును అభినందించారు.

## ఇంటి పన్ను ఖాళీ స్థలాల పనులు చెల్లించండి ఐదు శాతం రాయితీ పొందండి

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2025-2026 సంవత్సరమునకు ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను చెల్లించి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఐదు శాతం రాయితీని పొందవచ్చని డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ 2025-2026 సంవత్సరంకుగాను ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను పై ఐదు శాతం రాయితీ కల్పించిన సందర్భంగా, నగర ప్రజల సౌకర్యార్థం నగర పరిధిలో గల క్యాష్ కౌంటర్లే కాకుండా ప్రజలు సచివాలయంలో కూడా పన్నులు చెల్లించవచ్చని, ఆన్లైన్లో పన్నులు చెల్లించిన కూడా ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్నుపై ఐదు శాతం రాయితీ సౌకర్యం కలదని తెలిపారు.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 2025 -26 సంవత్సరానికి గల ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను ఏక మొత్తంలో చెల్లించి ఐదు శాతం రాయితీని పొందగలరని డిప్యూటీ కమిషనర్ కోరారు.

# డ్రోన్ టెక్నాలజీపై ప్రభుత్వం దృష్టి

## కలెక్టరు మహేష్ కుమార్



**అమలాపురం ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**వ్యవసాయ సాగుకు ఆధునిక సాంకేతికతను జోడిస్తూ డ్రోన్ టెక్నాలజీతో అన్న దాతకు ఆసరాగా నిలవాలని ప్రభుత్వం దృష్టిసారించి ఆ దిశగా చర్యలు వేగవంతం చేసిందని, జిల్లా కలెక్టరు మహేష్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో అభ్యుదయ రైతులు డ్వాక్రా సంఘాల సభ్యులు, వ్యవసాయ డిగ్రీ పొందిన విద్యా ర్థులు మూడు కేటగిరీలలో 134 మందికి కర్నూలు ట్రిపుల్ ఐ టీ డిజైన్ అండ్ మ్యాను ఫ్యాక్చరింగ్ సాంకేతిక ప్రతినిధులు కృష్ణ నాయక్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు చేపట్టనున్న వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొ దటిసారిగా కోనసీమ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించి శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వ్యవసాయం పనులు మరింత సులువుగా చేపట్టేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. మూడు నెలల క్రితమే ప్రోగ్రాం డిజైన్ చేశామని తెలిపారు మండలానికి ఆరుగురు చొప్పున శిక్షణ కొరకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ముందుగా వ్యవ సాయ సాగు క్షేత్రాలను ఆశించిన క్రిమి కీటకాలను ఈ డ్రోన్లు ఫ్లయింగ్ కెమెరాల ద్వారా గుర్తించి విశ్లేషించడం జరుగుతుందని తదుపరి వాటి నివారణ కొరకు పురుగుల మందులు డ్రోన్ల ద్వారా సులభతరంగా పిచికారి చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో ఖర్చులు తగ్గించుకునేందుకు డ్రోన్ల వినియోగం పెంచుకోవలసిన ఆవశ్యకత ప్రభుత్వం గుర్తించి ఆ దిశగా చర్యలు చేపట్టిందన్నారు. మానవ వనరుల లభ్యత తగ్గటం కూలీల ధరలు అమాంతంగా పెరగడంతో ఎకరా పొలంలో క్రిమిసంహారక మందులు, ఎరువుల పిచికారీకి అవుతున్న ఖర్చు అక్షరాలా రూ.2 వేలు అని ,అదే డ్రోన్ల ద్వారా అయితే డబ్బులు ఆదా అవడం తో పాటుగా సమయం కూడా కలిసి వస్తుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల తయారీ,వినియోగం ఫ్లయింగ్ వంటి అంశాల్లో ఐదు రోజులు పాటు క్షుణ్ణంగా తర్ఫీదును ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు.తదుపరి డ్రోన్ పైలెట్ లైసెన్సులు జారీ చేస్తారన్నారు ఈ డ్రోన్ ఖరీదు రూ.1,80,000 వరకు ఉంటుందన్నారు. తొలుతగా స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు ప్రయోగాత్మకంగా డ్రోన్ ఫ్లయింగ్ విధానాలపై అవగాహన పెంపొందించి తదుపరి వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కల్పిస్తారన్నారు.వీటిపై బేసిక్ స్థితిగతులు ఆపరేటింగ్ విధి విధానాలపై క్షుణ్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని ఎటువంటి సందేహాలు ఉన్న బృంద సభ్యుల ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో వీటి వినియోగం ద్వారా ప్రయోజ నాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.వ్యవ సాయంలో డ్రోన్లు తనదైన ముద్ర వేస్తున్నాయని ప్రధానంగా మానవ వనరుల కొరతతో కొందరు రైతులు డ్రోన్ల వినియోగంపై ఆసక్తి చూపుతున్నారన్నారు. పంటలపై ఆశించే పురు గులు, తెగుళ్ల నివారణకు పిచికారీ చేసే మందులను వాటి ద్వారా స్ప్రే చేస్తే తక్కువ ఖర్చు, సమయం ఆదా అవుతుందన్నారు. డ్రోన్ సాంకేతిక నిపుణులు కృష్ణ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా కోనసీమ జిల్లాలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారం భించడం జరిగిందని, డ్రోన్ తయారీ ఎగురవేసే విధానంపై శిక్షణ ఉంటుందన్నారు.డి ఆర్ డి ఎ, పి డి సాయినాథ్ జైచంద్ర గాంధీ మాట్లాడుతూ తొలి దశలో 8 డ్రోన్లను జిల్లా సమాఖ్య నిధుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా సమాఖ్యల ఆధ్వర్యంలో వీటిని శిక్షణ పొందిన డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో వినియోగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు, డిపిఎం గణపతి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులు





**విజయవాడ పశ్చిమ ఎప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నగరంలో డీసెల్టింగ్ పనులను విస్తృతంగా చేపట్టి, వర్షం పడిన వర్షపు నీటి నిలువలు రోడ్డుపైన ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించగా నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులు అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ మాట్లాడుతూ, కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో డీసిల్టింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వర్షాలు పడిన రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అందులో భాగంగా సోమవారం సర్కిల్ వన్ పరిధిలో 46వ డివిజన్ ఐరన్ యార్డ్, మరియు 44వ డివిజన్ బైపాస్ రోడ్ నందు డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయని, సర్కిల్ 2 పరిధిలో సింగ్ నగర్ ఫ్లైఓవర్ నుండి నూజివీడు రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాంతాలలో గల ఔట్ఫాల్ట్ డ్రైనలలో డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయని, సర్కిల్ 3 పరిధిలో గల గుణదల ఆటోనగర్ గుంటతిప్ప డ్రైనలలో డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

## వివిధ కార్పొరేషన్ల రుణాలకై ఇంటర్వ్యూలు పూర్తి



**జి.కొండూరు :ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**వివిధ కార్పొరేషన్ల రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాలులో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా బి.సి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, ఈబీసీ, కమ్మ, కాపు, రెడ్డి, శాలివాహన, మేదర కార్పొరేషనుల ( ఓ.బి. ఎం.ఎం.ఎస్ ) పరిధిలోని వారికి స్వయం ఉపాధి పథకం కింద మందుల షాపులు, బుట్టల అల్లకం, కుండల తయారీ, ఎం.ఎస్.ఎం.ఎ గ్రూప్ రుణాలు మంజూరు కోసం జి.కొండూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 662 మంది దరఖాస్తు చేయుట జరిగిందని వెల్లడించారు.దరఖాస్తులను పరిశీలించుటకు మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, బ్యాంకు అధికారులతో 6 టీములు ఏర్పాటు చేసి ఏప్రిల్ 7వ తేదీ సోమవారం ఇంటర్వ్యూ నిర్వహించటం జరిగిందని తెలియజేశారు.మండలంలోని కుంటముక్కల, వెంకటాపురం,గుర్రాజుపాలెం, జి.కొండూరు, చెవుటూరు గ్రామాలు 1వ టీం లో గడ్డమణుగు,పినపాక,కట్టుబడిపాలెం, సి.హెచ్. మాధవరం గ్రామాలు 2వ టీం లో, కవులూరు గ్రామం 3వ టీం లో , అలాగే గంగినేనిపాలెం,మునగపాడు,సున్నంపాడు, తెల్లదేవరప్పాడు,దుగ్గిరాలప్పాడు గ్రామాలు 4వ టీం లో వెల్లటూరు, కోడూరు, చిననందిగామ, భీమవరప్పాడు, చేగిరెడ్డిపాడు,కందులపాడు గ్రామాలు 5వ టీం లో మరియు 6వ టీం లో వెలగలేరు, ఆత్కూరు,హెచ్.ముత్యాలంపాడు గ్రామాలు ఉన్నాయని తెలియజేశారు.అయితే 1వ టీం లో ఉన్న గ్రామాల నుంచి మొత్తం 222 మంది వివిధ రుణాల కోసం దరఖాస్తు చేయగా వీరిలో 199 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని తెలిపారు. అలాగే 2 వ టీం లో ఉన్న గ్రామాల నుంచి 64 మంది దరఖాస్తు చేయగా వీరిలో 57 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారన్నారు.3వ టీం లో ఉన్న కవులూరు గ్రామం నుంచి 40 మంది కి గాను 36 మంది, 4వ టీం లో ఉన్న గ్రామాల నుంచి 129 మంది దరఖాస్తు చేయగా వీరిలో 114 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారన్నారు. 5వ టీం లో ఉన్న గ్రామాల నుంచి మొత్తం 154 మంది దరఖాస్తు చేయగా వీరిలో కేవలం 96 మంది మాత్రమే ఇంటర్వ్యూకు హాజరయ్యారనీ, 6వ టీం లో ఉన్న గ్రామాల నుంచి 53 మంది దరఖాస్తు చేయగా 53 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని స్పష్టం చేశారు.జి.కొండూరు మండలానికి మేదర 02 యూనిట్లు, శాలివాహన 03 యూనిట్లు, బీసీ కార్పొరేషన్ 48 యూనిట్లు, కాపు కార్పొరేషన్ 14 యూనిట్లు, ఈ బీసీ రెండు, కమ్మ కార్పొరేషన్ 3, రెడ్డి కార్పొరేషన్ 01, ఆర్యవైశ్య కార్పొరేషన్ 01, బ్రాహ్మణ కార్పొరేషన్ 02, అలాగే ఎం ఎస్ ఎం ఈ స్కీం కింద గ్రూప్ రుణముగా కమ్మ కార్పొరేషన్ తరపున జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేసుకొనుటకు 01 యూనిట్ మంజూరయ్యాయని ఎంపిడివో పేర్కొన్నారు.ఇంటర్వ్యూ ప్రక్రియను స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ పరిశీలించారు.

## అవ్వారు శ్రీదేవికి యువ నాట్య గురు పురస్కారంతో సత్కారం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7(వార్తా ప్రభా ప్రతినిధి):** సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, నాట్యానికి సేవలందించిన కొండపల్లికి చెందిన నాట్య గురువు అవ్వారు శ్రీదేవికి ఘన సత్కారం లభించింది. శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వ్యవస్థాపక కార్యదర్శి, నాటాచార్య సప్పా శివకుమార్ శిష్యురాలు, దేవి కూచిపూడి నృత్యాలయ నాట్యాచార్య శ్రీదేవిని విజయవాడ గాంధీ నగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో యువ నాట్య గురు పురస్కారంతో ఆదివారం రాత్రి సత్కరించారు. శ్రీదేవి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఏ కాలనీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నృత్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నాట్యాచార్య శివకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీదేవికి సత్కారం లభించడం పట్ల శిక్షణ పొందుతున్న వారు హర్షం వ్యక్తం చేశారు.

## "భద్రాద్రి రాముడి" సన్నిధిలో ప్రభుత్వ విప్ అడ్లూరి

**జగిత్యాల, ఏప్రిల్ 7(వార్తా ప్రభా ప్రతినిధి): :**రాష్ట్ర ప్రభుత్వ విప్, జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం భద్రాచలం సీతారామ చంద్ర స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.భద్రాచలంలో శ్రీ సీత రామ చంద్ర స్వామి వారల పట్టాభిషేక మహోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.అత్యంత ముఖ్యమైనభద్రాద్రి రాముడి పట్టాభిషేకం రోజు స్వామివారిని దర్శించుకోవడం అదృష్టమని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రాధాన అజెండా...

- ప్రభుత్వం దృష్టికి పిఆర్‌సి చైర్మన్ నియామకం.. పెండిరగ్ డిఏలు మంజూరు.
- ఎన్‌టిఆర్ జిల్లా నూతన అధ్యక్షులుగా డి.సత్యానారాయణరెడ్డి ఏకగ్రీవం ఎన్నిక..
- ఏపిఎన్‌జివో రాష్ట్ర నేతలు కె.వి.శివారెడ్డి ఎ. విద్యాసాగర్



**విజయవాడ, ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ఏపిఎన్జివో అసోసియేషన్ పనిచేస్తుందని పి.ఆర్.సి చైర్మన్ నియామకం పెండిరగ్ డిఏలు మంజూరు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాడం జరిగిందని ఏపిఎన్జివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. శివారెడ్డి ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ లు తెలిపారుఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎన్టిఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం గాంధీనగర్ లోని ఏపిఎన్జివో హెూం నందు జిల్లా సహా అధ్యక్షులు పి. రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా పదవీ భాధ్యతలు నిర్వహిస్తున్న ఎ. విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నేపథ్యంలో ఖాళీ అయిన జిల్లా అధ్యక్ష పదవికి ప్రస్తుతం జిల్లా కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తున్న డి. సత్యానారాయణ రెడ్డిని జిల్లా అధ్యక్షులు గాను సహాధ్యక్షులు గా వి .వి .ప్రసాద్ కార్యదర్శి గా పి.రమేష లను కార్యవర్గం కో-ఆప్షన్ పద్ధతి లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.శివారెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఏపిఎన్జివో అసోసియేషన్ ఎన్టిఆర్ జిల్లా శాఖకు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర సంఘ పక్షాణ ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై జిల్లా నగర శాఖ కార్యవర్గం ప్రత్యేక దృష్టి పెట్టాలని సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను పరిష్కారించాలని రాష్ట్ర జెఎసీ నేతలు ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఉద్యోగులు సంఘ నాయకులు ఐక్యమత్యంతో ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు .ఏపిఎన్జివో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఆర్థిక శాఖ మంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసి ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించాలని కోరామన్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం 6,300 కోట్ల రూపాయలను విడుదల చేసి ఉద్యోగుల బకాయిలను చెల్లించడం జరిగిందన్నారు. వేతన సవరణ గడువు జుల్కై 2023 నుంచి మొదలు కావాల్సి ఉండగా గత ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించిందని, కానీ వేతన సవరణ కమిటీ చైర్మన్ గత సంవత్సరం రాజీనామా చేసినప్పటికీ, గడువు ముగిసి రెండు సంవత్సరాలు అయిన్నప్పటికి ఇంతవరకు పిఆర్సీ కమిటీ చైర్మని నియమించడం జరగలేదని వెంటనే పిఆర్సీ కమిటీ చైర్మన్ నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఉద్యోగులకు ప్రతి ఆరు నెలలకు రాష్ట్ర ప్రభుత్వం డి.ఏ మంజూరు చేయాల్సి ఉందని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక, పెండిరగ్ లో ఉన్న డి.ఏలను మంజూరు చేయలేదని డిఏలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని విద్యాసాగర్ తెలిపారు. కో ఆప్షన్ ఎన్నికకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.జగదీశ్వర రావు పర్యవేక్షులుగా సహాధ్యక్షులు నాగూర్ షరీఫ్ లు వ్యవహరించారు అనంతరం నూతన అధక్ష్యులుగా ఎన్నికైన డి. సత్యానారాయణ రెడ్డిని సహాధ్యక్షులు వి.వి.ప్రసాద్ కార్యదర్శి పి. రమేష్ లను పలువురు ఘనంగా సన్మానించి. అభినందనలు తెలిపారు. ఎన్నికకు సమావేశంలో ఎపి ఎన్ జి ఒ రాష్ట్ర కోశాధికారి రంగారావు గుంటూరు జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు సిటీ అధ్యక్షులు ఎస్.సూర్యం కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సురేష్ నాయుడు పశ్చిమ కృష్ణా కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, వి. నాగార్జున, యం. రాజుబాబు, జి. రామకృష్ణ, ఆర్. శ్రీనివాసరావు, యం. గోపాలకృష్ణ, బి.వి. రమణ, సిహెచ్ దిలీప్ కుమార్, డి. విశ్వనాథ్, వై రవి, కె. శివలీలా నగర కార్యవర్గ సభ్యులు సివిఆర్ ప్రసాద్, ఎస్కె. నజీర్హుదీన్, డిఎస్ఎన్ శ్రీనివాస్, వివిధ శాఖాల ఉద్యోగు సంఘ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## దూసరపాము గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 07, వార్తప్రభ)**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా 1945లో వెలసిన రామాలయం నందు పురోహితులు పుల్లాబట్ల. ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో కందేపల్లి. వెంకటరమణ దంపతులచే శ్రీరాముని కళ్యాణ వేడుక గావించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం.పీ.టీ.సీ.,గ్రామ పెద్దలు గ్రామస్తులు,పలువురు మాట్లాడుతూ పూర్వీకుల నుండి ప్రతి శ్రీరామనవమికి ఈ విధంగానే శ్రీరాముని కళ్యాణ వైభోగం జరిగించి పలు సాంప్రదాయాల నృత్యాలు, భజన కార్యక్రమాలు చేయడం ఆనవాయితీగా వచ్చిందని తెలిపారు.కళ్యాణం అనంతరం గ్రామస్తుల సహాయ సహకారార్థలతో పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

### కూటమి నాయకుల సమావేశం





**ఆగిరిపల్లి,ఏప్రిల్ 07,(వార్త ప్రభ )**పొన్నం కళ్యాణం మండపం లో ఎన్డీఏ కూటమి నాయకులు సమావేశం జరిగింది.ఈనెల 11 వ తేదీన జరుగు పి 4 కార్యక్రమానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నూజివీడు మాజీ పరిశీలకులు ఎంవియస్ చౌదరి , నెరుసు సతీష్ ,చిట్నేని శివరామకృష్ణ, నక్కనబోయిన వేణు ,(బొద్దనపల్లి సర్పంచ్) డొండపాటి ఏసు పాదం ,(ఈదర సర్పంచ్) మాదల సత్యాకుమార్ , ఆరేపల్లి శ్రీనివాసరావు ,(తోటపల్లి సర్పంచ్) మండల బిజెపి అధ్యక్షుడు కొవ్వలి బాబురావు ,చౌటపల్లి విక్టర్ బాబు (ఆగిరిపల్లి సర్పంచ్) టౌవన్ పార్టీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు ,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గన్నారు.

## ఈదురు గాలితో కూడిన భారీ వర్షం



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 07,( వార్త ప్రభ )** మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో సోమవారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం నెలకొంది. ఈ ఈదురు గాలుల వలన హై స్కూల్ సమీపంలో తాటి చెట్టు విరిగి రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయినవి. దానివల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే విద్యుత్ శాఖ స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఆ విద్యుత్ స్తంభాలను పునః ప్రారంబించారు.

## ఎమ్మెల్యే ముత్తుములను సన్మానించిన ఏ.ఎం.సి.చైర్మెన్ పూనూరు భూపాల్ రెడ్డి



**గిద్దలూరు, ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని, కంభం ఏఎంసీ చైర్మన్ గా ఎన్నికైన పూనూరు భూపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,, తనను గుర్తించి ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కి, తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## కోళ్ల ఫారం గోడ కూలి ఆర్టీసీ కండక్టర్ మృతి





**జి.కొండూరు: ఏప్రిల్ 7 (వార్తాప్రభ):** పాడుపడిన కోళ్ల ఫారం గోడకూలి ఆర్టీసీ కండక్టర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామ శివారు పినపాక రోడ్డులో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది.సేకరించిన వివరాల ప్రకారం జి.కొండూరు గ్రామానికి చెందిన వుయ్యూరు మంగారావు(45) ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పని చేస్తున్నాడు.సోమవారం సాయంత్రం మంగారావు, వాకింగ్ చేసేందుకు మరో ఇద్దరు కండక్టర్లతో కలిసి గ్రామ శివారులోని పినపాకరోడ్డులోకి వెళ్లారు.అదే సమయంలో తీవ్రమైన గాలి, వాన ప్రారంభం కావడంతో ఇంటికి తిరుగు పయనమయ్యారు.ఈ క్రమంలో పినపాక రోడ్డు పక్కనే ఉన్న కోళ్లఫారం షెడ్డు వద్దకు మంగా రావు అతని స్నేహితులు పరుగుతీశారు. అయితే ముందుగా మంగరావు కోళ్ల ఫారం లోపల గోడపక్కన నిలబడ్డాడు.అతని ఇద్దరు స్నేహితులు కూడా కోళ్లఫారం షెడ్డులోకి వెళ్లే లోపు గోడకూలి శిధిలాలు మంగారావు మీద పడ్డాయి.దీంతో మంగారావు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జి.కొండూరు ఎస్ఐ సతీష్కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.మృతుడు కి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## గుడివాడ -ఇందిరానగర్ కాలనీలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**గుడివాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వాడవాడలా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు దేవాలయాలలో చలువపందిళ్ళు ఏర్పాటు చేసి కళ్యాణాలను నిర్వహించి.. పానకాలను పంపిణీ చేశారు. పలు చోట్ల అన్నసమారాధన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక బేతవోలులోని ఇందిరానగర్ కాలనీలోని శ్రీ సీతారామ లక్ష్మణ అంజనేయ స్వామివార్ల అలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటి చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, వెనిగండ్ల రామకృష్ణ (నాని), చేకూరి జగన్మోహనరావు లు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కొడాలి రాజా, కొమ్మురు శ్రీను, బోశెట్టి రాంబాబు, రాజులపాటి బాబ్జీ, జి.రాము, ఎస్.శంకర్ లు పాల్గొన్నారు.

## మైలవరం లో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు ప్రారంభం







**మైలవరం,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్, మోస్ట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంప్యూ టర్, టైలరింగ్, బ్యూటిషియన్, మగ్గం డిజైనర్ వర్క్ శిక్షణ తరగతులను నూజివీడు రోడ్డులోని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్యక్షు రాలు కోయ సుధ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో మోస్ట్ అధ్యక్షులు చనుమోలు వరప్రసాద్, ఉపాధ్యక్షులు అడుసుమిల్లి విఠల్ బాబు,ప్రధాన కార్యదర్శి జవ్వాజి రామారావు కోశాధికారి అమీర్ హంజ ,మదర్ థెరీసా ట్రస్ట్ కార్యదర్శి సగ్గుర్తి విజయలక్ష్మి, కోశాధికారి ద్రోణవల్లి విజయలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి మహిళల ఆర్ధిక అభివృద్ధి కి ఈ శిక్షణలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు నైపుణ్యం, ఉపాదికల్పన కు ఎలాంటి ఖర్చు లేకుండా ఇలాంటి ట్రైనింగ్ సెంటర్ ను ఈ ప్రాంతంలో ఉండటం మీ అందరి అదృష్టం అని దీనిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. స్వచ్ఛందంగా సమాజానికి సేవలందించే ట్రస్ట్ నిర్వాహకులకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.అనేక రకాలుగా సమాజానికి సేవలందిస్తున్న కోయసుధ ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు ఈ ప్రాంతంలో ప్రారంభం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జూలకంటి ప్రసాద్ వెంకటరెడ్డి, మన్నే శ్రీను సభ్యులు దునకా ప్రసాద్,వీరాచారి,ధనలక్ష్మీ అధిక సంఖ్యలో మహిళలు, యవతీ, యువకులు, ట్రైనర్స్ లో పాల్గొన్నారు.

## సోమన్న "బడి అమ్మ ఒడి" పుస్తకావిష్కరణ తాజ్ హెూటల్, హైదరాబాద్ లో



**కర్నూలు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెద్దకడబూర్ మండల పరిధిలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంబదహాళ్ లో గణితోపాధ్యాయు డుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న 67వ పుస్తకం "బడి అమ్మ ఒడి" పుస్తకావిష్కరణ తాజ్ మహల్ హెూటల్,నారాయణగూడ ,హైదరాబాద్ లో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథి గౌరవ పార్లమెంటు సభ్యులు డా.కె.లక్ష్మణ్ ,వాల్మీకి సాహిత్య,సాంస్కృతిక సేవా సంస్థ గౌరవాధ్యక్షులు,విశ్రాంత భూగర్భ గనుల శాఖ అధికారి డా.వి.డి.రాజగోపాల్ ,తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీ శంకర్ , విశ్రాంత అటవీశాఖ అధికారి ఏ.ఎల్.కృష్ణారెడ్డి ,అధ్యక్షులు డా.వి.యస్.రావు గారు మరియు కార్యక్రమానికి విచ్చేసిన అతిరథ మహారథుల చేతుల మీద శ్రీరామ నవమి సందర్భంగా ఆవిష్కరించారు.అనంతరం జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న,అచిర కాల వ్యవధిలో 66 పుస్తకాలు రచించి,పలు చోట్ల వాటిని ఆవిష్కరించిన గద్వాల సోమన్న అవిరళ కృషిని గుర్తించి సత్కరించారు.సన్మాన గ్రహీత, కృతికర్త గద్వాల సోమన్న ను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## పిఏసిఎస్ అధ్యక్షుడు సోమ సేవలు అభినందనీయం

● మాజీ ప్రతిపక్షనేత లింగం ప్రసాద్..



**గుడివాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ముదినేపల్లి మం॥ పేరూరు గ్రామ వాస్తవ్యులు దాకరం పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు సోమ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ కాలేజీ రోడ్ చౌదరి పేటలో శిరీష రిహేబిటేషన్ సెంటర్ లో మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం నందు చిన్నారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత లింగం ప్రసాద్ విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగం ప్రసాద్ మాట్లాడుతూ సోమ సత్యనారాయణ గత 8 సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనల్ని పొందుతున్నారు. అలాగే ఆయన స్వగ్రామైన పేరూరు గ్రామంలో కూడా అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్నారనీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, నర్ని వెంకట రామారావు, సోమ కొండలరావు, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఏపీ ఎస్‌డబ్ల్యుసి చైర్మన్ రావి

● జొన్నపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన రావి..



**గుడివాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర అభివృద్ధి.. ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. నందివాడ మం॥ జొన్నపాడు గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం పార్టీ నేత వెనిగండ్ల రామకృష్ణ, పార్టీ నాయకులతో కలిసి రావి వెంకటేశ్వరరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలో గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల అస్తవ్యస్తమైన రాష్ట్రంలోని వ్యవస్థలను గాడిలో పెట్టిన సీఎం చంద్రబాబు, అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని రావి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ పట్టణ అధ్యక్షుడు దిట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యార్లగడ్డ రవి, చాట్రగడ్డ రవి, సింగరాల రాధాకృష్ణ, యేసుపాదం, ప్రదీప్, నంబూరి రాకేష్, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు, మలిరెడ్డి నాగభూషణం రెడ్డి, సరిపల్లి ఉమామహేశ్వర రెడ్డి, భరద్వాజ్, దేశమాల శేఖర్, వన్నెం సరళ, బాబి, రాఘవరెడ్డి, అం జిరెడ్డి, విజయ్, దావీదు, వరప్రసాద్, నాగేశ్వరరావు, ఎండిఓ మల్లీశ్వరి, విఆర్ఓ శేఖర్, పంచాయతీ సెక్రటరీ సందీప్, విఓఆర్డీఓ భాష, ఈఓ సూరిబాబు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ అమ్మ వారి గోశాలకు 100 వరిగడ్డి కట్టలు విరాళం..



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ తిరుపత మ్మ అమ్మవారి దేవస్థానం గోశాల లోని గోవులకు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన రైతు సముద్రాల లక్ష్మీపతి కుమారుడు వీరరాఘవులు దంపతులు గోవులకు 100 వరిగడ్డి కట్టలు. పదివేల రూపాయల విలువ గల వారిగడ్డిని వారి సొంత ఖర్చు లతో దానంగా సమర్పించినారు. దాతకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కిశోర్ కుమార్ మరియు చైర్మన్ జంగాల శ్రీనివాస్ అభినందనలు తెలిపి అమ్మవారు దర్శనం కల్పించి ప్రసాదాలు అందజేశారు.

## నేత్రపర్వంగా సీతారాముని కళ్యాణ వేడుక..



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో వివిధ రామాలయంలో సీతారామ కళ్యాణ వేడుకల్లో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా ఆదివారం నిర్వహించిన్నారు. పెనుగంచిప్రోలు లో పడమర బజారు వద్ద జమ్మి శెట్టు సెంటర్ లో వున్న శ్రీ కోదండ సీతారామస్వామి వారి దేవాలయంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో ఆలయ కార్యనిర్వాహధికారి కిశోర్ కుమార్, చైర్మన్ జంగాల. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు నిర్వహించడం జరిగింది, అలాగే తూర్పు బజారు దళిత వాడ ( మాల పల్లి) లో వున్న సీతారామ ఆలయం లో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం నేత్రపర్వంగా నిర్వహించారు. సీతారాముని వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భక్తులు సీతారామ దేవతా మూర్తులను దర్శించుకున్నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ పురోహితులు శివరాం బట్ల ఆంజినేయులు శాస్త్రోక్త మంత్రోచ్చారణల మధ్య మేళ్ళతాలాలు మంగళ వాయిద్యాల మధ్య సీతారాముల వారి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ దళిత వాడలో ఆలయ సంప్రదాయం ప్రకారం కొంతమంది దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కల్యాణ వేడుకల్లో భక్తులు మరియు పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బొల్లా, రవికుమార్, కుల పెద్ద పణితి. పూర్ణయ్య,కమిటీ సభ్యులు కనపర్తి, శ్రీనివాసరరావు, పణితి, వీరరాఘ వులు,దుంపల, శ్రీనివాసరరావు,ఉమా,తుమ్మల. బ్రాహ్మం, ఆది నారాయణ, ము చ్చు, రామకృష్ణ, తుమ్మల, నాగేశ్వరరావు,తుమ్మల, అశోక్,తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం కుల పెద్దల సమక్షంలో 500 వందల మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది..

## శ్రీ సీతారాముడి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

● ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు.. ● శ్రీ రామనవమి అన్న సమారాధన ప్రారంభించిన.. గోకవరపు సునీల్



**గుడివాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** స్వామి వారి ఆశీస్సులతో శ్రీరామనవమి పర్వదిన వేడుకలు వైభవంగా జరగడం సంతోషకరమని, శ్రీ సీతారాముడి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ ఆకాంక్షించారు. స్థానిక ఏలూరు రోడ్డు లోని గాంధీ బొమ్మ వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిసిన సందర్భంగా సోమవారం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటీ పెద్దలు పెద్దమల్లు వెంకటేశ్వరరావు, కొత్త మురళీ కృష్ణారావు మరియు భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సమారాధనను స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి సునీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం గత 40 సంవత్సరాలుగా గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. ఉత్సవాలు వైభవంగా ముగియడంతో శాంతి నిమిత్తం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పెద్దలు నేరెళ్ల సురేష్ కుమార్, పెద్దమల్లు పద్మావతి, కొత్త సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజులలో పెద్ద ఎత్తున చేరికలు

● గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ..




**గుడివాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయులు, న్యాయవాది, బీసీ నాయకులు కొలుసు రాజాకి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ రాజా చేరిక పార్టీ కి చాలా బలం అని అన్నారు. వారి రాజకీయ అనుభవం పార్టీకి చాలా అవసరం అని పేర్కొన్నారు. బలహీన వర్గాల ఎదుగుదల కు జనసేన పార్టీ అనువైన వేదిక అని పేర్కొన్నారు. రాబోయే రోజులలో గుడివాడ నియోజకవర్గంలో మరిన్ని చేరికలు పెద్దయెత్తున ఉంటాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, గునుకుల వినోద్, సుంకర వెంకట్,గుండు వెంకట్రావు, షేక్ మీరా షరీఫ్, పడాల పూర్ణ, దుర్గారావు, సాయి కృష్ణా, గుండా మహేష్, వీర మహిళలు సౌమ్య, కళ్యాణి, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన పదకొండవ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం..





**గుడివాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం సోమవారం (ది. 7/4/25వ తేదీన) ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటి గుడివాడ శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు గుడివాడ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌ను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా రోగులను అందుతున్న చికిత్స విధానాలు, వారికి వసతి సదుపాయం.. అలాగే పలు రకాల వార్డులను పరిశీలించారు. ఈ క్రమంలో రోగులను ప్రత్యక్షంగా కలిసి వారికి అందుతున్న సదుపాయాలను అడిగితెలుసుకున్నారు. ఒక్కొక్క విభాగంలో రోగికి ఎంత సమయం పడుతుందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండ్ంట్ డాక్టర్ ఇందిరాదేవి, పలు విభాగాలకు చెందిన వైద్యులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలచర్ల శ్రీనివాసులు, పానెల్ లాయర్లు మరియు పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నంశెట్టి మణికంత - దుర్గశ్రీ ల వివాహ వేడుక



**గుంటూరు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** కోరుకొల్లు వాసి శ్రీ చెన్నంశెట్టి వెంకన్న – ధన సరోజినీ ల కుమారుడు చి. మణికంత..... అందె ఆదినారాయణ (లేటు) – సరస్వతి ల కుమార్తె చి.ల. సౌ. దుర్గశ్రీ ల వివాహ రిసెప్షన్ వేడుక కోరుకొల్లు లోని చెన్నంశెట్టి వారి స్వగృహం లో సోమవారం వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుక లో పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## హైవే పై మొక్కలు నాటి నందనవనం గా తీర్చి దిద్దిన బాపులపాడు పంచాయతీ





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రధాన రహదారికి నూతన శోభ సంతరించుకుంది. చూపరులను ఇట్టే ఆకర్షించే విధంగా బాపులపాడు గ్రామ పంచాయతీ 60 సంవత్సరాల చరిత్రను తిరగరాస్తూ విజయవాడ రోడ్ ను సుందరంగా నందన వనంగా తీర్చిదిద్దారు. నాలుగు రోడ్ల కూడలి లోని హనుమాన్ ఆలయం నుండి వేలేరు అడ్డ రోడ్ వరకు 500కు పైగా మొక్కలు నాటారు.ఇది బాపులపాడు గ్రామ పంచాయతీ తో పాటు వేలేరు గ్రామ పంచాయతీ కూడా ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ గ్రీనరీ 5 లక్షల రూపాయల వ్యయంతో పెద్ద ప్రాజెక్ట్. ఏదేమైనా ఇది పెట్టటం కంటే ఈ మొక్కలను పోషించటం గొప్ప విషయం. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సూచనల మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ తెలిపారు. బాపులపాడు గ్రామ ప్రజలతో పాటు ఈ ప్రధాన రహదారి మీదుగా ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాపులపాడు గ్రామ పంచాయతీ అధికారులను, ప్రజాప్రతిని ధులను అభినందిస్తున్నారు. ఈ నందనవనం హైవే గ్రీనరీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం ఉదయం అధికారులు, ప్రజా ప్రతినిధు లు మొక్కలు నాటి ఈ మహత్తర కార్యక్రమాన్ని శేరినరసన్నపాలెం వెళ్లే అడ్డ రోడ్ వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఎం డి ఓ కంబాల జోగేశ్వరారావు, ఇఓ బి.శేషపూర్ణేశ్వరీ, ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు దయ్యాల రాజేశ్వ రరావు, గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టౌన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవరపు భాస్కర్ గణేష్, చిన్నాల లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు,కొల్లి బుజ్జి,వరిగంజి కిషోర్ ,మొవ్వా బుజ్జి , వేములపల్లి శ్రీనివాసరావు, సురేష్, వడ్డిల్లి లక్ష్మీ, ఈఓ పి ఆర్ డి కన్నంరెడ్డి లక్ష్మయ్య , జాస్తి భూపతి రావు, దయాల రాజీవ్ కాంత్, తాడిశెట్టి శ్రీనివాసరావు, కడవకొల్లు నాగరాజు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వాన్ని సాయాన్ని సద్వినియోగం పరుచుకోవాలని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు పెడన మండలం జింజేర్ గ్రామానికి చెందిన పడమటి మాణిక్యాలరావు కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 37,29 2 మంజూరు కాగా ఆ చెక్కును ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగాసోమవారం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమ మేధ్యేయంగా ముందుకు సాగుతుందని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రజలకు అందేలా చర్య తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దాదాపు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన హామీలను కూడా నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు పేద ప్రజలలో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మన సంపద - డాక్టర్ చప్పిడి




**కాకినాడ రూరల్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఆరోగ్యమే మన సంపద అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆహార నియమాలు పాటిస్తూ మంచి ఆరోగ్యవంతులుగా జీవించాలని అంతకంటే మనం ఎన్ని కోట్లు సంపాదించిన మన ఆరోగ్యం చాలా ముఖ్యమని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాస్టు డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మారావు క్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ తూరంగి అయ్యప్ప స్వామి గుడి నుంచి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ 106 గవర్నర్ పెంకే గోవిందరాజు విశిష్ట అతిథిగా దక్షిణ భారత మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనుం శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా పాస్టు ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ గోవిందరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని మన క్లబ్ నుంచి అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తామని ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి మేము కృషి చేస్తామని తెలిపారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించి మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అలై పెంకె శివకుమార్ ,ఎంబివి సత్యనారాయణ, విశ్వనాథ మాస్టారు ,కృష్ణవేణి ,డి సత్తిబాబు, తేజ ,తెలగని వీరభద్రరావు,కిరణ్ కుమార్ ,కాకరపల్లి వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# ఘనంగా సమారాధన



**విస్సన్నపేట,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 9 తేదిన ఇంటర్వ్యులు

**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో బిసి కార్పొరేషన్ రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 9 తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ధరా కాస్తులు చేసుకున్న వారికి మండల పరిషత్ కార్యాలయం లో ఇంట ర్వ్యులు నిర్వహించ నున్నారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. శ్రీను తెలిపారు. ఉదయం పెనుగంచిప్రోలు,ముచ్చింతాల, అనిగండ్ల పాడు, గుమ్మడి దూరు, శివాపురం, లింగగూడేం,కొల్లికోళ్ళ, ముళ్లపాడు, గ్రామాల లబ్ధిదారుల కు మధ్యాహ్నం 1 గంట నుండి సోబ్బాయి గుడెం, వెంకటాపురం, వెంగనాయకుని పాలెం, శనగపాడు, తోటచర్ల, నావాబుపేట, కొనకంచి, గ్రామాల వారికి ఇంటర్వ్యులు జరగనున్నాయి. కావున ఆ ఆ గ్రామాల బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారు తప్పనిసరిగా హాజరు కాగలరని ఎం.పి.డి.ఓ. విజ్ఞప్తి చేశారు..

# వీరవల్లి గ్రామంలో షిరిడి సాయిబాబా ఆలయంలో సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో షిరిడి సాయిబాబా ఆలయంలో సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి లంక వెంకటేశ్వరరావు, పద్మశ్రీ దంపతులు సాంప్రదాయ ప్రకారం స్వామివారికి పుట్టు వస్త్రాలను సమర్పించి పీటల మీద కూర్చుని కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు శ్రీనివాసరావు రాజేశ్వర శర్మ ఈ పూజ నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కళ్యాణ మహోత్సవంలో కోడే బోయినబాబి, రావిఈశ్వర్, మాచినేని బాలకృష్ణారావు తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నడుపూరులో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం




**పెడన,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఎమ్ ఎల్ ఏ కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు నడుపూరులో జాతీయ ఉపాధి పథకం పనులు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు నీట సంఘం అధ్యక్షులు పరసా వెంకటేశ్వరావు చీర్ల కృష్ణంరాజు కన్నెపోటి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**గుంటూరు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ వారి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ నగర్ 1 వ లైన్ లో గల సంజీవయ్య నగర్ రైల్వే గేట్ దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ కూడా ఆరోగ్యాన్ని సంరక్షించుకొని జీవిత కాలాన్ని పెంచుకోవడానికి తగిన వ్యాయామం వంటివి చేసుకోవాలి. రోజు కొంత సమయం నడకకు కేటాయించాలి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో హాసిని ఐ మిత్ర ఆప్టికల్స్ వారిచే కంటి పరీక్షలు నిర్వహించి రాయితీపై కళ్ళజోళ్ళు అందించడం జరిగినది. కె.యస్ పున్నారావు క్లినికల్ లేబరేటరీ వారిచే బీపీ, షుగర్ వంటి పరీక్షలతో పాటుగా మిగిలిన రక్త పరీక్షల మీద రాయితీ ఇవ్వడం జరిగినది. ప్రాక్టీషనర్ వేల్పుల కోటేశ్వరరావు వారిచే జనరల్ మెడికల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు మరియు ఎతోస్ డెంటల్ హాస్పటల్ వారిచే దంత పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకున్నారు. ప్రస్తుత రోజులలో దయాబెటిక్ అనే వ్యాధి వయస్సు తో తారతమ్యం లేకుండా అందరిలో కనబడుతుంది. చిన్న పెద్ద తేడా లేకుండా దయాబెటిక్ పేషెంట్స్ ఎక్కువ అవుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడం వల్ల, అలాగే జంక్ ఫుడ్ తినడం వల్ల ఈ సమస్య ఎదురవుతున్నట్లుగా ప్రాక్టీషనర్ వేల్పుల కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్, మెటికల సురేష్ యాదవ్, సునీలు మరియు వాలంటరీస్ చంద్ర కిరణ్, బాల హనుమాన్, సాయి తేజ, నారాయణ పాల్గొన్నారు.

# మన విద్యార్థులకు చేయూతనివ్వండి

- కెనడాలోని తెలుగు సీఈవోలకు ఆచార్య యార్లగడ్డ విజ్ఞప్తి





**టొరంటో (కెనడా),ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** కెనడాలోని తెలుగు విద్యార్థులు ఉపకార వేతనాలు, ఉద్యోగాల విషయంలో ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వారికి చేయూతనివ్వాలని కెనడాలోని వివిధ సంస్థల తెలుగు సీఈవోలకు విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం టొరంటో నగరంలోని బంజారా ఇండియా రెస్టారెంట్‌లో పలువురు తెలుగు సీఈవోలతో సమావేశమైన యార్లగడ్డ, ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత అమెరికా–కెనడా, కెనడా–భారత సంబంధాలలో వచ్చిన మార్పుల కారణంగా తెలుగు విద్యార్థులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. కెనడాలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని, తెలుగు సంఘాలతో చర్చించి, విద్యార్థులకు ఉపకార వేతనాలు, పార్ట్ టైం ఉద్యోగాలు, అర్హతలున్న వారికి శాశ్వత ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు సమస్యపై అవగాహన ఉందని, విద్యార్థులకు సహాయం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గతంలో చదువుకోసం వచ్చిన తెలుగువారిలో 80 శాతం మంది వర్క్ పర్మిట్ తో ఉద్యోగాలు పొందే వారు ఉండేవారని, అయితే ప్రస్తుతం ఈ సంఖ్య 20 శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు. చాలామంది విద్యార్థులు తమ భవిష్యత్తుపై అనిశ్చిత పరిస్థితిలో ఉన్నారని, వారికి సహాయం చేయడానికి తాము ముందుంటామని ఆ సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు. భారత సాంస్కృతిక రాయబారిగా కెనడాలో పనిచేసిన సమయంలో ఆచార్య యార్లగడ్డ ఏర్పరచుకున్న సంబంధాల వల్ల ఈ చర్చలు ఫలవంతంగా సాగాయి. ఈ సందర్భంగా "నమస్తే కెనడా" పత్రిక అధినేత , ప్రముఖ హిందీ సాహితీవేత్త శరణ్ ఘయ్, తెలుగు ఖతులు (ఫాంట్లు) రూపొందించిన తొలి విదేశాంధ్రులలో ఒకరైన రచయిత శ్రీకృష్ణ దేశికాచార్యులను ఆచార్య యార్లగడ్డ విశ్వ హిందీ పరిషత్ తరఫున సత్కరించారు. విండ్సర్ నగరంలో కెనడాలో అతిపెద్ద టాక్స్ కన్సల్టింగ్ సంస్థలలో ఒకటైన 8 నగరాలలో కార్యాలయాలు కలిగిన లిబర్టీ టాక్స్ కు చెందిన తెలుగు ప్రముఖులు సూర్య బెజవాడ, విశాల్ బెజవాడలను కలిసి అక్కడి తెలుగు విద్యార్థులకు సహాయంగా నిలవాలని కోరారు. ఈ సమావేశాల నిర్వహణ బాధ్యతలను బంజారా ఇండియా రెస్టారెంట్ అధిపతి వీరెళ్ళ రాజేష్, మారియట్ హోటల్స్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న పొతకమూరి భానుకుమార్ చేపట్టారు.

# విద్యుత్ ప్రమాద ఘటనల్లో బాధిత కుటుంబాలకు వెంటనే పరిహారం అందించండి

- సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ వినతికి కలెక్టర్ స్పందన



**అవనిగడ్డ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** విద్యుత్ ప్రమాద ఘటనల్లో బాధిత కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ అధికారులను ఆదేశించారు. ఘంటసాల మండలం కొడాలి గ్రామానికి చెందిన ఓ కేసులో విద్యుత్ శాఖ పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ మీకోసం కార్యక్రమంలో వినతి పత్రం అందించారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలతో 24 గంటల్లో నివేదిక సమర్పించాలని, వెంటనే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపేదిగా ఉన్న కలెక్టర్ స్పందన పై పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డీ. కె. బాలాజీ IAS ని కలిసి, కృష్ణాజిల్లా, ఘంటసాల మండలం, కొడాలి గ్రామానికి చెందిన ఓ కేసులో విద్యుత్ శాఖ పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ గ్రామంలోని జగనన్న కాలనీలో కొడాలి గోపి ( 27 ) నిర్మాణంలో ఉన్నటువంటి ఇంటి గోడలు తడుపుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై 25.05.23 వ తేదీన మరణించినందున APERC NO 09/2023. (Compensation of victims of electrical accident regulation% 2017) ప్రకారం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ఎపిసిపిడిసిఎల్ కృష్ణాజిల్లా సూపరింటెండింగ్ ఇంజనీరు( ఆపరేషన్ సర్కిల్) మచిలీపట్నం, వారు తగిన చర్యలు తీసుకోగలందుకు, కృష్ణజిల్లా కలెక్టర్ కి సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ గ సంబంధిత అధికారులను పిలిచి మొత్తం కృష్ణాజిల్లాలో విద్యుత్ షాక్కు గురై మరణించిన వారి కేసులు ఎన్ని ఉన్నాయి.? ఇప్పటి వరకు ఎంతమందికి ప్రమాద బీమా ఇచ్చారు.? ఇంకా ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి.? అని ఆరా తీసి 24 గంటల్లో దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే బాధిత కుటుంబ సభ్యులకి అందవలసిన ప్రమాద బీమా ని వెంటనే విడుదల చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జంపాన శ్రీనివాస్ గౌడ్ వెంట యుఎఫ్ ఆర్ టి ఐ కార్యకర్త బి.దుర్గాప్రసాద్ ఉన్నారు.

# మల్లయ్య స్వామి గట్టు కింద గుట్టేమిటో?



**విస్సన్నపేట,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండ పర్వ మల్లయ్య స్వామి గట్టు దగ్గర ఉన్న బండరాయి క్రింద బంగారు నాణాలు 17వ శతాబ్దంలో రాజుల కాలంలో ఉంచారని ప్రచారం పూర్వీకుల ద్వారా తెలుస్తోందని 20 సంవత్సరాల క్రితం అర్ధరాత్రి భారీ ప్రొక్లైన్ తీసుకువచ్చి బండరాయి తొలగించేందుకు ప్రయత్నించగా మురాయించిందని వచ్చిన వాళ్ళు ఆ యంత్రాన్ని అక్కడ వదిలేసి పారిపోయారని సర్వత్రా వినిపిస్తుంది. ఇటీవల గట్టు పరిసర ప్రాంతాలలో మట్టి తవ్వకాలు జరిపిన గట్టుపైకి వాహనాలు వెళ్ళేందుకు రహదారి ఏర్పాటు చేసిన బండరాయి పరిసరాలలో యధావిధిగా ఉంచడం జరిగిందని వినిపిస్తుంది. ఏది ఏమైనా మహత్యం కలిగిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారు కృపా కటాక్ష వీక్షణాలు ఆయన లీలలు ఎన్ని చెప్పుకున్నా ఇంకా మిగిలే ఉంటాయని భక్తులు అంటున్నారు. బొబ్బిలి యుద్ధం సమయంలో ఆనాడు పాల్గొన్న రాజులు స్వామి సన్నిధిలో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో పూజలు నిర్వహించారని దేవాలయ ట్రస్ట్ కుటుంబీకులు తెలియజేశారు.

# ఐ.ఐ.హెచ్.పి.జాతీయ అధ్యక్షునిగా శివమూర్తి




**కాకినాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషియన్స్ జాతీయ అధ్యక్షునిగా సీనియర్ హోమియో వైద్యుడు కె.ఎన్.ఎన్.శివమూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా హోటల్ అతిధి ఇన్ ఆవరణలో ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్టు ప్రముఖ హోమియో వైద్యులు సలాది సూర్య కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాలకు చెందిన హోమియో వైద్యులంతా హాజరై శివమూర్తిని సన్మానించారు. చిన్న స్థాయి పదవుల నుంచి మొదలైన ఆయన ప్రస్థానం నేడు జాతీయ అధ్యక్షునిగా అత్యున్నత పదవి అధిరోహించారన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా నుంచి ఐ.ఐ.హెచ్.పి.నేషనల్ జాయింట్ సెక్రటరీ, సౌత్ జోన్ తరపున డాక్టర్ సుబ్బారావు, ఐ.ఐ.హెచ్.పి. స్టేట్ జాయింట్ సెక్రటరీగా డాక్టర్ ఎం.ఎస్.ఆర్.శాస్త్రి, ఐ.ఐ.హెచ్.పి. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షునిగా డా.సలాది సూర్య కిరణ్, డా.లక్ష్మి హాజరయ్యారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నేత్ర పర్వముగా రాములోరి కళ్యాణం



**పెడన,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. పెడన పట్టణ ఆర్యవైశ్య పెద్దలు కొల్లిపర కృష్ణాంజనేయ గుప్తా కనక జయలక్ష్మి దంపతుల కుమారుడు పరిపూర్ణ గుప్త కోడలు వాణిశ్రీ దంపతులచే సీతారాముల కళ్యాణమును శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లిపర కృష్ణాంజనేయ గుప్త వారి నివాసం నుండి వాసవి ప్రార్ధన మందిరం వరకు నిర్వహించిన సన్నాయి మేళం ఊరేగింపులో ఏర్పాటుచేసిన భక్తి పాటల కోలాట ప్రదర్శన పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించిన భక్తులకు పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు పానకం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం 11 సూత్రాలు కమిటీ వైస్ చైర్మన్ జల్లూరి రమేష్ పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ గుప్తా కోశాధికారి తాడేపల్లి కృష్ణ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు జల్లూరి రవి సభ్యులు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యదర్శి కొమ్మూరి సుమన కోశాధికారి పొన్నూరు అపర్ణ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కోశాధికారి తమ్మన అన్నపూర్ణ ఉపాధ్యక్షురాలు కొల్లూరి పద్మ సభ్యురాలు జల్లూరి గంగ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కూడా 42 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి

- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం
- వినతి పత్రం అందజేసిన రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరావు గౌడ్



**విజయవాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభు త్వం ప్రవేశపెట్టిన విధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరావు గౌడ్ ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. సోమవారం సీఎం కార్యాలయంలో ముఖ్యమ ంత్రిని కలిసి ఈ విషయమై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం బిల్లును రాష్ట్రంలో ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు. ఈ బిల్లు వల్ల వెనుకబడిన తరగతుల వారికి విద్య ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అన్నారు. టిడిపి పార్టీ బడుగు బలహీన వర్గాల వారికి వెన్నెముకగా ఉంటుందన్నారు. మాజీ ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ బడుగు బలహీన వర్గాల వారికి 27% రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. తద్వారా గ్రామ సర్పంచ్ మండల పరిషత్ జిల్లా పరిషత్ లలో బీసీలకు అవకాశాలు వచ్చాయన్నారు. తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గతంలో బీసీ బిల్లు 27% రిజర్వేషన్లు సర్పంచి, ఎంపీటీసీ, జడ్పిటిసి లకు మాత్రమే ఉన్నాయన్నారు. బలహీన వర్గాల వారి కోసం చట్టసభలలో శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, రాజ్యసభ సభ్యులకి కూడా రిజర్వేషన్ వర్తించేలా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. తమిళనాడులో 58% రిజర్వేషన్ అమలవుతుందని తెలంగాణలో 42% రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వల్ల కొన్ని చిన్న చిన్న జాతుల వారికి, కొన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం జరిగిందన్నారు.

# పల్లెల అభివృద్ధికి సీఎం కృషి

- సీసీ రోడ్ల ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కిర్లంపూడి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పల్లెల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ పరిధి కిర్లంపూడి,జగపతినగరం, చిల్లంగి గ్రామాల్లో సీసీ రోడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షులు చదరం చంటి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి పల్లెను అభివృద్ధి పదంలో నడపాలనే ఉద్దేశంతో ఈ సీసీ రోడ్ల నిర్మించడం జరిగిందన్నారు. మురుకి వాడల నుండి రోడ్డు మార్గంలో వెళ్లే విధంగా ఈ రోడ్ల నిర్మాణం జరుగుతుంది దీనికి సహాయ సహకారాలు అందరూ అందిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పల్లె పల్లెకు గ్రామ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరిక నిరంతరం ప్రజల కోసమే ఆయన ఆలోచన కాబట్టి ప్రజలందరూ టిడిపి ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను గుర్తించాలని ఎవరికి ఏఅవసరం వచ్చినా నేను ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జెడ్పిటిసి తోట గాంధీ ,మండల అధ్యక్షులు చదరం చంటిబాబు, జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, టిడిపి సీనియర్ నాయకులు తూము కుమార్ ,కుర్ల చినబాబు ,కాళ్ళ వెంకటేష్ , టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188